నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 24 నవంబర్ 2025
పేజీలు 13






# ముగిసిన సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

- జయంతికి హాజరైన ఉపరాష్ట్రపతి ఏపీ తెలంగాణ సీఎంలు
- పోటెత్తిన భక్తజనం
- సాయి నామస్మరణతో దద్దరిల్లిన ఆధ్యాత్మిక కేంద్రం
- భక్తుల తాకిడితో కిక్కిరిసిన హిల్ వ్యూ స్టేడియం
- కిలోమీటర్ల మేర బారులు తీరిన భక్తులు
- గత పది రోజులుగా పండుగలా సాగిన శతజయంతి ఉత్సవాలు

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో సత్య సాయి బాబా శతజయంతో త్సవాలు. లక్షలాదిమంది భక్తాదుల సమక్షంలో ఆదివారం ముగిశాయి. సత్య సాయి బాబా 100 వ శతజయంతోత్సవాలను అటు సత్యసాయి ట్రస్టు, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కనీ విని ఎరుగని వీధిలో భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. లక్షల సంఖ్యలో భక్తులు దేశ విదేశాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి తరలి రావడంతో ఎక్కడ చూసినా సాయినామస్మరణలతో పురవీధులు కిక్కిరిసిపోయాయి. ప్రశాంతి నిలయం, హిల్ వ్యూ స్టేడియం, సాయి కుల్వంత్ హల్‌తో పాటు పురవీధులన్నీ భక్తులతో కొద్దిగా నిండిపోయింది. ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలిరావడం తో భక్తులను కట్టడి చేయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడక్కడ పోలీసు యంత్రాంగం భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్న ఆరోపణలు కూడా భక్తుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

04

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/ పుట్టపర్తి మేజర్ న్యూస్

# అనంతలో దౌర్జన్యకాండ..

శ్రీనివాస హాస్పిటల్ పై వైసిపి నేత సత్యనారాయణ రెడ్డి ధ్వంసరచన..

హాస్పిటల్ ఎలివేషన్.. ఇంటీరియర్.. లిఫ్ట్.. స్టెప్స్.. ఇతర సామాగ్రి ధ్వంసం...

పట్టపగలే నడి నగరంలో అరాచకం..

దాదాపు రూ 3 కోట్లు ఆస్తి నష్టం..

ఇదివరకే టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సత్యనారాయణ రెడ్డిపై కేసు నమోదు.. అయినా నివారించలేని పోలీస్ శాఖ..




అనంతపురం మేజర్ న్యూస్

గతంలోనే శ్రీనివాస హాస్పిటల్ యజమానులు శ్రీనివాస్, రఘు, శ్రీలత రెడ్డిలు మరో పార్ట్నర్ అయిన సత్యనారాయణ రెడ్డి పై అరాచక శక్తులను వెంటవేసుకొని దౌర్జన్యానికి దిగాడని ఫిర్యాదు చేయగా.. కేసు మాత్రమే నమోదు చేసి చేతులు దులుపుకున్న పోలీసుల నిర్లక్ష్యం ఇప్పుడు ఆ ఆసుపత్రి విధ్వంసానికి కారణమైంది. ఆ సమయంలోనే కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇంతటి విధ్వంస రచనకు వైరి వర్గం పాల్పడి ఉండేది కాదన్నది యదార్థ సత్యం.

3

అనంత నగరంలో శాంతి భద్రతలు క్షీణించాయా..? జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెనక బాగాన ఉన్నా సాయి నగర్ మూడో క్రాస్ ల (పాత పావని) శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ విధ్వంసం ఇలాంటి ప్రశ్నలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నడినగరంలో పట్టపగలు 30 మంది అరాచక శక్తులు ఇంతటి విధ్వంసకాండ కు తెగబడడం దేనికి సంకేతం. అసలు ఇది అనంత నగరమా.. లేక ఆటవిక సమాజమా.. సమాధానం పోలీసులే కాదు. కూటమి ప్రభుత్వ పెద్దలు కూడా చెప్పాల్సి ఉంది. పౌరుల ధన, మాన, వస్తు, ఆస్తి సంరక్షించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కోట్లాది రూపాయల నష్టానికి దారితీసింది. అనంత నగరవాసులను భయకంపితులను చేసింది.

## బాబా జయంతికి సాయి సేవకుల అన్నదాన కార్యక్రమం

**బాబా జయంతి వేడుకలు జరుపుకోవడం మా అదృష్టం - డాక్టర్ రాజేష్**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని సాయి సేవకులు అన్నదాన కార్యక్రమం వాల్మీకి సర్కిల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయి సేవకులు డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక గురువు, కులాలకు మతాలకు అతీతంగా సన్మార్గంలో ప్రతి మానవుడు నడవాలని, సత్య సాయి బాబా ఎన్నో ప్రవచనాలు, భజన, తదితర సేవా కార్యక్రమాలు చేసిన మహానుభావుడని డాక్టర్ రాజేష్ అన్నారు. మానవుడు ఆధ్యాత్మిక చింతనతో, భక్తి భావంతో మెలగాలని ఆధ్యాత్మ గురువు ఎన్నో విచారణ కార్యక్రమాలలో మానవుని యొక్క గొప్పతనాన్ని చెప్పారని సత్య సాయి బాబాను రాజేష్ కొనేడారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిత్యం సేవా కార్యక్రమాలతోపాటు, అన్ని రాష్ట్రాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా వైద్యాన్ని అందిస్తున్నారని డాక్టర్ రాజేష్ పేర్కొన్నారు. అనంతరం సత్య సాయి సేవకులు పట్టణంలోని వాల్మీకి సర్కిల్ లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వామి వారి జన్మదిన వేడుకలను సాయి సేవకులు ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## బెలుగుప్ప టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్ తిప్పేస్వామి ఎన్నిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్ తిప్పేస్వామిని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య తెలిపారు. మల్లికార్జున మాట్లాడుతూ మండలంలోని 19పంచాయతీలు ఉండగా అన్ని గ్రామపంచాయితీలలో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. బెలుగుప్ప కమిటీలో ఉపాధ్యక్షులుగా ఈశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా ధనుంజయ రెడ్డి, కోశాధికారిగా రుద్రయ్య, కార్యనిర్వహక అధ్యక్షులుగా రామలింగ, ఎం రాము, జి తిప్పయ్యలను, కార్యదర్శులుగా ఎం ధనుంజయ, ఎన్ సురేష్ నాయక్, ఎన్ ప్రభాకర్ నాయకులను ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

## బెలుగుప్పలో సత్యసాయి భజన మందిరంలో ఘనంగా 100వ సత్యసాయి జన్మదిన వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కాటకాలతో తల్లడిల్లిపోతున్న రోజుల్లో వర్షాలు లేక, పంటలు పండక, తాగడానికి గుక్కెడు నీళ్లు లేక, కరువు కాటకాలతో తల్లడిల్లిపోతున్న ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చిన జల ప్రదాత, ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన విద్యాదాత, దేశంలోని పలు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా కార్పొరేటర్ స్థాయిలో ఉచిత వైద్యం అందించిన వైద్య నారాయణుడు, అద్వైతం, మతం, ధర్మం సమాజం, ఆధ్యాత్మికం, నీతిబోధ, మత సామరస్యం, సకల ప్రాణాల పట్ల ప్రేమ అహింస, ఆయన మార్గాలని, ఆయన సేవా కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా 130దేశాల్లో 1200 సత్యసాయి కేంద్రాలలో ఉన్నాయి. అంతేగాక ప్రపంచవ్యాప్తంగా పది కోట్ల మంది భక్తులు ఆరాధిస్తున్న వ్యక్తి, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ భగవాన్ సత్యసాయిబాబా 100వ జన్మదిన వేడుకలు బెలుగుప్ప సత్యసాయి భజన మందిరములో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సత్యసాయి చిత్రపటానికి పుష్పాలంకరణ, అభిషేకాలు పురోహితులు నందకిషోర్ స్వామి నిర్వహించారు. వచ్చిన భక్తులు స్వామి వారి పూజలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాటిల్ శ్రీనివాస్ రెడ్డి, దొణతిమ్మ రాయుడు, కెవి సాయిరాం, హరి, హనుమంతప్ప, కాశీనాథ్, గ్యాస్ శ్రీధర్, సరోజమ్మ, పూర్ణిమ, భువనేశ్వరి, వరలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

**వైసీపీఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** బెంగళూరు నగరంలోని జక్కూరు ఏరోడ్రోమ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హిందూపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, పలువురు వైసిపి నాయకులు కలిశారు.

# ప్రభుత్వ స్థలమా.. ప్రైవేట్ స్థలామా ?

- రాచానుపల్లి సర్వే నెం. 164-4,5,6లో గత ఐదేళ్లుగా మాజీ మిలటరి ఉద్యోగి ప్లాట్లు వేసి విక్రయాలు
- ప్లాట్లను కొనుగోలు చేసిన.. అనేక మంది మధ్యతరగతి ప్రజలు
- కొనుగోలు చేస్తుకున్న వ్యక్తులకు డి.పట్టాలు ఇచ్చారు.. అగ్రిమెంట్‌లు చేసుకున్నారు.
- ప్రస్తుతం ప్రభుత్వ భూమంటూ.. సీపీఐ ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు
- ప్రభుత్వ భూమిలో..పాట్ల విక్రయాలు చేస్తుంటే... అప్పటి రెవిన్యూ అధికారులు ఏం చేశారు ?
- లక్షలాది రూపాయిలు పెట్టి..స్థలాలు కొనుగోలు చేసిన ప్రజల పరిస్థితి ఏంటి ?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆ స్థలములో ప్లాట్లను కొనుగోలు చేసింది పేద,మధ్య తరగతి ప్రజలే. ప్రస్తుతం సీపీఐ ఆధ్వర్యంలో వందలాది మంది గుడిసెలు వేసుకుంది పేద ప్రజలే. అయితే ఈ స్థలము ప్రైవేట్ వ్యక్తులదా ? ప్రభుత్వానిదా ..పేదలు వేసుకున్న గుడిసెలు నిలబడతాయా.. లక్షల రూపాయిలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలు.. మా పరిస్థితి ఏంటి అని..దిక్కుతోచక 20 రోజులుగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే..అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి సర్వే నెం. 164-4,5,6లలో భూమిని అక్కంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తుల నుండి. కొనుగోలు చేశానని.. ఓ మాజీ మిలటరి ఉద్యోగి..గత ఐదారు సంవత్సరాల నుంచే ఆ స్థలమును చదును చేసి.._ ప్లాట్లు వేశారు. ఒక్కొక ఇంటి స్థలము. రెండు సెంట్లు చొప్పున వందలాది ప్లాట్లు వేసి రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు ధర నిర్ణయించారు. కాస్తా తక్కువ ధర,నగరానికి దగ్గర కావడంతో అనేక పేద, మధ్యతరగతి ప్రజలు.. ఎంతో అవస్థలు పడి సంపాదించుకుని.. పోగు చేసుకున్న లక్షలాది రూపాయిలు డబ్బులతో..పై సర్వే నెంబర్లల్లో ప్లాట్లను కొనుగోలు చేశారు. అయితే ప్లాట్లు కొన్నవారికి డి.పట్టాలు. ఇవ్వడంతో పాటు... అగ్రిమెంట్లు కూడా చేయించారు. కొనుగోలు చేసిన వ్యక్తులు కూడా తమ పాట్లకు హద్దులు గా బండలు నాటుకున్నారు. మరికొందరు సిమెంట్ దెబ్బలు నాటుకున్నారు. మరికొందరు గుణాదిలను నిర్మించుకున్నారు. స్థోమత లేని వారు...ప్లాట్ల సరిహద్దులు రాళ్లు అలాగే ఉన్నాయి. గత ఐదారు ఏళ్లుగా ఎవరు ఆ స్థలంలోకి మాదని.. వెళ్లలేదు. ప్రస్తుతం ఈ భూమి... ప్రభుత్వనిది అంటూ.. సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, పేదలతో 20 రోజులుగా..గుడిసెలు వేస్తున్నారు. పేదలతో గుడిసెలు వేయించడం తప్పు కాదు. ప్రస్తుతం గుడిసెలు వేసిన స్థలములో గతంలోనే..అనేక మంది..మధ్య తరగతి ప్రజలు లక్షల రూపాయిలు పెట్టి.. ప్లాట్లను కొనుగోలు చేశారు..వారి.. పరిస్థితి ఏంటి ? వారు నష్టపోవాల్సిందేనా. ఈ విషయాన్ని రెవిన్యూ అధికా రులు వీలైనంత స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

**గద ఐదేరెళ్లల్లో ప్లాట్లు వేసి..విక్రయాలు చేస్తుంటే.. అప్పటి రెవిన్యూ అధికారులు ఏం చేశారు ?**

గత ఐదేరేళ్లల్లో రాచానుపల్లి సర్వే నెం. 164-4,5,6లలో భూమిలో మాజీ మిలటరి ఉద్యోగి .ప్లాట్లు వేసి.. విక్రయాలు చేస్తుంటే... అప్పటి రెవిన్యూ అధికారులు.. ఎందుకు అడ్డుకోలేదని.. ఏం చేశారని..విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అన్ని సంవత్సరాల పాటు ప్లాట్లు వేసి విక్రయాలు జరుపుతుంటే... అప్పటి రెవిన్యూ అధికారులకు ఈ విషయం తెలియదా ? పై భూమి ప్రభుత్వానిది...ఈ స్థలాన్ని అక్రమించి... ప్లాట్లు వేస్తే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత మాజీ మిలటరి ఉద్యోగికి ఎందుకు నోటిసులు ఇవ్వలేదు. అప్పటి రెవిన్యూ అధికారులకు ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన బాధ్యత లేదా ? అప్పుడే అడ్డుకుని....ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఉంటే.. ఈ పరిస్థితులు తలెత్తివికాదు. ఇలా ప్రభుత్వాలు మారినప్పుడు.. భూముల మార్పు కూడా జరుగుతుంటే... ఎంతో కష్టపడి..తమ పిల్లల భవిష్యత్తు కోసం పొగు చేసుకుని డబ్బుతో... స్థలాలను కొనుగోలు చేసి మా పరిస్థితి ఏంటి పలువురు పేద, మధ్య తరగతి ప్రజలు వాపోతున్నారు.

## పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు

**నూరు మందికి ఉచితంగా చీరలు, అన్నదాన కార్యక్రమం**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ సత్య సాయి బాబా భజన మండలిలో నవంబర్ 23 ఆదివారం పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు సందర్భంగా నూరు మంది మహిళలకు ఉచితంగా నూరు చీరలను అందించడం జరిగింది. ఈ చీరలను, దొనతిమ్మరాయడు, కేబీ సాయిరాం, పాటిల్ శ్రీనివాస్ రెడ్డి, హనుమంతప్ప, హరి, గ్యాస్ శ్రీధర్, పాల్గొని చీరలను అందించడం జరిగింది అలాగే నారాయణ సేవ కింద వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**బాధితులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**

**ఎల్వోసి త్వరలో వచ్చేలా చూస్తా**

**అధైర్య పడొద్దు అండగా ఉంటా ఎమ్మెల్యే సురేంద్రబాబు**





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వివాహ వేడుకలకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీకొని గాయాలతో అనంతపూర్ సన్రైజర్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు సన్రైజర్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామాంజనేయులు, ఆనంద్, కరుణ%శీ% ఆస్వత్తలను పరామర్శించారు. అనంతరం వారికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి త్వరలో వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం వైద్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించి, త్వరగా బాధ్యతలు కోలుకునే విధంగా చూసుకోవాలని వైద్యులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ, నేను అండగా ఉంటానని, అధైర్య పడకుండా ఉండాలని వారికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

## కొనకొండ్లలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

**150మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ**



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కొనకొండ్ల గ్రామంలో శ్రీ సత్య సాయి వాటర్ లైన్ మాన్ బోయ జయన్న ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు ఆదివారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ సత్యసాయి బాబా పాదుకులకు రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. అనంతరం సాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. 150 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీ భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ట్రాక్టర్ పై ఉంచి డప్పు వాయిద్యాల మధ్య గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయన్న కుటుంబ సభ్యులు జయ్యన్న, శంకరమ్మ, నరేష్, భీమ లింగ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా సేవలు చిరస్మరణీయం

**మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** భగవాన్ సత్యసాయి బాబా సేవలు,బోధనలు చిరస్మరణీయమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు.మేయర్ మహమ్మద్ వసీం తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం భగవాన్ శ్రీసత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ సత్యసాయి బాబా సమాజానికి చేసిన సేవలను గుర్తించుకోవాలని, ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని సేవా భావంతో మెలగాలన్నారు.తన బోధనలతో అనంతపురం జిల్లా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కల్పించారని కొనియాడారు.జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా విద్య,వైద్య సేవలు అందించారని కొనియాడారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్,ఇషాక్,రహంతుల్లా మాజీ వక్స్ బోర్డ్ అధ్యక్షులు కాగజ్ ఘర్ రిజ్వాన్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.






# ప్రైవేటు.. దందా...

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో యథేచ్ఛగా ప్రైవేటు స్కానింగ్ సెంటర్ నుంచి రోగులు**

**చీకటి పడితే ప్రైవేటు దందాకు మార్గం సుగమం**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**వారికి వాటా అందుతోందని ఆరోపణలు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పేద రోగులకు అందించాల్సిన వైద్య సేవలను ప్రైవేటు దందాగా మార్చిన వైనం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. చీకటి పడితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఇతర ప్రాంతం నుంచి రోగులు యదేచ్ఛగా వచ్చి ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఆసుపత్రిలోని ఎం ఆర్ ఐ స్కానింగ్ చేసుకుంటూ వెళుతున్న వైనంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తీవ్రంగా డిమాండ్ పెరుగుతోంది. వివరాలలోకి వెళితే శనివారం రాత్రి 9:30 గంటల నుంచి పదిన్నర గంటల సమయంలో మ్యాక్స్ స్కానింగ్ సెంటర్ కు సంబంధించిన అంబులెన్స్ ద్వారా నాగేంద్ర అనే రోగిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి తరలించారు. అనంతరం పార్కింగ్ స్థలంలో కారును పార్క్ చేసి అందులోని రోగిని ఎం ఆర్ ఐ స్కానింగ్ కు తీసుకెళ్లారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఏం ఆర్ ఐ స్కానింగ్ తీయాలంటే సాధారణంగా వారం రోజులపాటు అనేక వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కానీ ఇలా బయట నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏకంగా రాత్రి సమయంలో బొట్టు చప్పుడు కాకుండా చేస్తున్న ఈ ప్రైవేటు దందాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చీకటి పడితే చాలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి చీకటి దందాలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకునేందుకు కొందరు కొత్త అవతారాన్ని ఎత్తి వారి కన్ననలలో ఈ వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈ ప్రైవేటు దందాపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా ఉన్నతాధికారులు కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం అంతా అత్యంత దౌర్భాగ్యంగా తయారైందంటూ విమర్శిస్తున్నారు. శానిటేషన్ మొదలు వైద్యుల పనితనం సిబ్బంది హాజరు తదితర అంశాలలో తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా చేయి దాటిపోయిందంటూ మండిపడుతున్నారు. అధికారులే సమయపాలన పాటించకపోవడం వారు ఏకంగా ఇతర ప్రాంతాలలో ఉంటూ ఆసుపత్రిని గాలికి వదిలేసారు అంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి దౌర్భాగ్యమైన పనులకు అడ్డాగా మారిందంటూ విమర్శిస్తున్నారు. పేద ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అధికార యంత్రాంగం ఆసుపత్రి వ్యవహారాన్ని గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటివరకు కనీస పర్యవేక్షణ చేయని సంబంధిత సూపరింటెండెంట్ ఆర్ఎమ్ఓలు అడ్మినిస్ట్రేటర్ కేవలం నామమాత్రపు విధులతో ఆసుపత్రిని పూర్తిగా బ్రష్టు పట్టించారు. దీనికి నిదర్శనం ఇలాంటి ఘటనలు రోజు చోటు చేసుకుంటున్నాయని విమర్శిస్తున్నారు.




# అనంతలో దౌర్జన్యకాండ...

మొదటి పేజీ తరువాయి

**హాస్పిటల్ ఎలివేషన్.. ఇంటీరియర్.. లిఫ్ట్.. స్టెప్స్ ఇతర సామాగ్రి ధ్వంసం.. దాదాపు రూ. 3 కోట్లు ఆస్తి నష్టం..**

సాయి నగర్ మూడో క్రాస్ లోని శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. అయితే ఇంతలోనే హాస్పిటల్ లో తనకు పూర్తి భాగం కావాలని సత్యనారాయణ రెడ్డి చేసిన డిమాండ్ కు ఒప్పుకోకపోవడంతో హాస్పిటల్ ఎలివేషన్, ఇంటీరియర్, లిఫ్ట్, స్టెప్స్, ఇతర సామాగ్రి ధ్వంసం చేయడంతో దాదాపు రూ. మూడు కోట్ల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు రఘు, శ్రీలత రెడ్డి వాపోయారు.

**వైసిపి ప్రభుత్వం లోనే బెదిరింపుల పర్వం.. బాధితురాలు శ్రీలత రెడ్డి..**



70 శాతం షేర్ హెూల్డర్స్ గా కలిగి ఉన్న శ్రీనివాస్, రఘు, శ్రీలత రెడ్డి అయిన తాము పొజిషన్ లో ఉండి, బ్యాంకు రుణం పొంది ఈ ఎం ఐ లు కడుతూ.. అన్ని హక్కులు కలిగి ఉన్నామని.. కొంత భాగం షేర్ కలిగిన సత్యనారాయణ రెడ్డి ఎలాగైనా ఈ ఆసుపత్రిని తానే దక్కించుకోవాలన్న ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వం లోని మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధు ల ద్వారా బెదిరింపుల పర్వానికి పాల్పడ్డాడు. వైసిపి నాయకుడిని, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడిని తను తలుచుకుంటే మీరు ఉండరని బెదిరిస్తూ గతంలోనే ఎన్నో హెచ్చరికలు చేశాడు. గత మూడు రోజుల క్రితం కూడా తన ఇంటి వద్ద మారునాయుధాలు దింపాడని సమాచారం వచ్చినట్లు టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఇంత విధ్వంసం జరగడం బాధాకరం. ఇంత దౌర్జన్యం చేస్తున్న తమకు న్యాయం చేసే వారే లేరా.. అంటూ ఆమె మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యారు. మద్యం మత్తులో వచ్చిన 30 మంది సత్యనారాయణ రెడ్డి అనుచరులు తనను వెంబడించగా వెనక గేటు నుండి తప్పించుకున్నానని పట్టపగలే ఇంత దుర్మార్గానికి పాల్పడుతున్న న్యాయం జరిగే పరిస్థితి ఉండదా.. అంటూ ఆమె వాపోయారు. జిల్లా ఎస్పీ స్పందనలో కూడా రెండుసార్లు ఫిర్యాదు చేసిన భద్రత కల్పించలేదన్నారు.

# అప్పుల బాధతో రైతు మృతి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం కరిడిపల్లి గ్రామానికి చెందిన కమ్మ చౌదరి అను వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి మృతి చెందడం జరిగింది. పూర్తి వివరాలు ఇలా... కమ్మ చౌదరికి తనకున్న 2.50 ఎకరాల పొలంలో పంటలు పెట్టుబడులకు, పంటలు పెట్టుటకు తనకు తెలిసిన వారి దగ్గర సుమారు రూ.10లక్షలు అప్పులు చేశాడు, అయితే పంటలు నష్టాలు రావడంతో శనివారం పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటుండగా ఇది చూసిన తన భార్య కమ్మ అనిత వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోయి అక్కడి డ్యూటీ డాక్టర్ సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురం కు పొమ్మని చెప్పాగా వెంటనే అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని పోగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోవడం జరిగింది. మృతుడి భార్య కమ్మ అనిత ఫిర్యాదు మేరకు శెట్టూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా దీపోత్సవం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం కళుహెూల 2116దీపోత్సవ కార్యక్రమం భాగంగా గ్రామంలో ప్రతి సంవత్సరం చివరి కార్తీక దీపో త్సవం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని ప్రజలు మేళా తాళతో ఊరేగింపుగా వెళ్లి గంగను తెచ్చి ఈశ్వర దేవాలయంలో అభిషేకం పూజలు చేసి పాడి పంటలు పండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మూలవిరాటుకు వివిధ పుష్పాలతో సుంద రంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకములు చేయించుకుని మొక్కుబడును తీర్చుకున్నారు.

# నేడు జాజరకల్ లో కోటి సంతకాల సేకరణ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని జాజరకల్లు గ్రామంలో నేడు సోమవారం సాయంకాలం మూడు గంటలకు కోటి సంతకాలు కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తరలి రావాలని రాయదుర్గం తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు తొండ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథరెడ్డి వస్తున్నట్లు తొండ వెంకటేష్ తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** స్థానిక పాత గుంతకల్లు ప్రాంతంలోని బేతాళప్ప గుడి సమీపంలో నివాసముంటున్న భవన నిర్మాణ కార్మికుడు బి హేమాద్రి గత మూడు నెలలుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి కుటుంబం ఆర్థికంగా చాలా కష్ట సమయంలో ఉందని స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఆ నలుగురు సేవా సమితి వెంటనే స్పందించింది. ఆదివారం హేమాద్రికి మొత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని ఆ నలుగురు వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా హేమాద్రికి అవసరమయ్యే సహాయం ఏదైనా ఉంటే, ఆ నలుగురు సేవా సమితి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, కేశవ, చక్రపాణి, లింగేశ్వర్, రమేష్, సాయి, భాస్కర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయాలు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** కనేకల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని బొమ్మనహాళ్ మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. 99 రూపాయలకు విక్రయించవలసిన చీప్ లిక్కర్ ను 130 నుంచి 150రూపాయలకు విక్రయిస్తున్నారు. 130కు విక్రయించవలసిన అడ్మిరల్ ను 160 రూపాయలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యమును ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులలో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాలలో ప్రతి దుకాణాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎమ్మార్పీ రేటుకే విక్రయించేటట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# వసతి గృహం పరిసరాల్లో అపరిశుభ్రత తొలగింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాకెట్ల సాంఘిక సంక్షేమ బాలుర వసితి గృహం ఆవరణంలో హాస్టల్ వార్డెన్ సూర్య ప్రకాష్ ఆదివారం పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వసతి గృహం చుట్టూ వేపుగా పెరిగిపోయిన కంపచెట్లు, పిచ్చి మొక్కలు జెసిబితో తొలగించారు. వసతి గృహం ప్రాంగణంలో చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తీయించి శుభ్రం చేయించారు. వసతి గృహం చుట్టూ కంప చెట్లు పెరిగి ఆ ప్రాంతమంతా విష పురుగులకు ఆవాసంగా ఉండేదని, దీంతో విద్యార్థులు బయటికి రావాలంటే భయాందోళన వ్యక్తం చేసే వారని వార్డెన్ తెలిపారు. అప్పుడప్పుడు పాముల సంచారం ఉండేదన్నారు. వసతి గృహం విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అప్పుడప్పుడు పరిశుభ్రత చర్యలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. త్వరలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించి వసతి గృహం ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొందిస్తామని వార్డెన్ సూర్య ప్రకాష్ తెలిపారు.

# మెప్మాలో కమీషన్ల తాండవం

## కమీషన్ ఇస్తే లక్షల్లో లోన్లు మంజూరు

- కమీషన్ ఇస్తే బ్యాంకు చుట్టూ చక్కర్లు... లేకుంటే రాం రాం
- లోన్ ఇచ్చినప్పుడల్లా ఒక గ్రూప్ నుండి 10 నుంచి 15 వేలు దాకా వసూలు చేస్తున్న ఆర్పీలు
- కమిషన్లలో టిపిఆర్ఓ, సిఓ లకు వాటాలు ముడుతున్నట్లు సమాచారం
- వాటాలు తీసుకోకుంటే చర్యలు ఎందుకు తీసుకోరంటూ మహిళలు మండిపాటు
- కసాపురంలో దాదాపు రూ.కోటి విలువ చేసే మినీ ఫంక్షన్ హాల్ ను నిర్మించిన టిపిఆర్ఓ



**కొందరు ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి వేళల్లో జీతాలు వస్తున్నా కూడా ఆశ తీరడం లేదు. కాసులకు కక్కుర్తి పడి కమీషన్లు తీసుకుంటూ పనులు చేస్తున్నారు. కాసులు ఇస్తే ఎంతటి పనైనా చేస్తాం లేదంటే కదలం అంటూ తెగేసి చెబుతున్నారు. ఇదే విధంగానే మెప్మాలో పనిచేసే కొందరు ఉద్యోగుల తీరు కూడా ఉందని చెప్పవచ్చు. ఏ పని చేయాలన్నా కమిషన్లు తీసుకుంటూ అవినీతికి తెరలేపుతున్నారు. ఈ తతంగంపై అధికారులకు తెలిసినా చూస్తూ మౌనం వహిస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదు ఎందుకో ?**

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్



**మహిళలను పీడించి కమిషన్లు లాక్కుంటూ :** పట్టణంలోని మహిళలను గ్రూపు సభ్యులుగా నియమించి వారికి జీవనోపాధి చూపించి లోన్లు మంజూరు చేయించి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం మెప్మా ను కొనసాగిస్తుంది. అయితే వారి జీవనోపాధి కోసం ఇతర వ్యక్తులపై ఆధారపడకుండా ఉండాలని ప్రభుత్వం నుంచి లక్షల్లో లోన్లు మంజూరు చేయిస్తూ వ్యాపారాలను ప్రారంభించి వాటిని విడతల వారీగా కట్టుకోవాలని ఆదేశించింది. అయితే ఆ లోన్లు మంజూరు చేయాలంటే గ్రూపు సభ్యులకు బ్యాంకులో ఖాతా ఉండి వారు తీసుకున్న నిధులను సక్రమంగా కడితే చాలు లోన్లు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ లోన్లు ఇస్తూ ప్రభుత్వం ఆదుకుంటుంది. అయితే దీనిని సక్రమంగా అమలు చేయాల్సిన మెప్మా అధికారులు, సిబ్బంది కమిషన్లకు కక్కుర్తి పడి దీనిని తప్పు దావ పట్టిస్తున్నారు. ప్రభుత్వం నుండి లోను మంజూరైనప్పుడు ఆర్పీలు బ్యాంక్ అధికారులతో మాట్లాడి లోన్ ఇప్పించినందుకు గాను ఒక్కొక్క గ్రూప్ నుండి 10 నుంచి 15 వేలు దాకా వసూలు చేస్తున్నట్లు మహిళల నుంచి ఆరోపణలు దండిగా వినిపిస్తున్నా యి. ఇది ఎందుకు ఇవ్వాలని కొందరి మహిళలు ప్రశ్నిస్తే ఇలాగే ప్రశ్నించారంటే ఇంకొకసారి లోన్లు మంజూరు చేయమని అనేక ఇబ్బందులు పెడతామని కొందరు ఆర్పిలు తెగేసి చెబుతున్నట్లు సమాచారం. ఈ విధంగా తీసుకున్నటువంటి కమిషన్లలో మెప్మాలో పనిచేసే సీవోలు టిపిఆర్ఓకు కూడా అందజేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సిబ్బంది నుంచి ఎలాంటి కమీషన్లు తీసుకోవడం లేదు**

**టిపిఆర్ఓ మోహన్ :** మహిళా గ్రూప్ సభ్యుల నుంచి ఎవరైతే ఆర్పీలు కమిషన్ను తీసుకుంటున్నారో వారి పేర్లు చెప్పండి వారిపై కఠినంగా చర్యలు తీసుకుం టాం. మా సిబ్బంది ఎవరు మాకు కమిషన్లు ఇవ్వడం లేదు. అలా వస్తున్నటువంటి ఆరోపణలలో వాస్తవం లేదు.

**రూ.కోటి విలువ చేసే మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం :** గుంతకల్లులోని మెప్మాలో పనిచేసే టిపిఆర్ఓ మోహన్ కసాపురంలోనే మద్దికేర రోడ్డుకు దాదాపుగా రూ.కోటి విలువచేసే ఒక మినీ ఫంక్షన్ హాల్ భవనం, గదులు అద్దెకు ఇవ్వడం కోసం కొన్ని పెద్ద గదుల భవనాన్ని నూతనంగా నిర్మించారు. అయితే ఇదిలా ఉండగా నేను ఎలాంటి కమిషన్లు సిబ్బందితో తీసుకోనని ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్నానని అలాంటి పని నేను చేయనని అంటున్నాడు. అయితే కోటి విలువ చేసే ఈ భవనం ఎలా వచ్చింది అని కొందరు బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

# ముగిసిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలు







మొదటి పేజీ తరువాయి

**పోటెత్తిన భక్తులు లక్షలాది మంది రాక.....**

పుట్టపర్తికి భక్తులు పోటెత్తారు...లక్షలాదిమంది భక్తులు తరలి రావడంతో ఎక్కడ చూసినా భక్తులతో కిటకిటలాడాయి. దాదాపు ఆదివారం రెండు లక్షల మంది పైగా భక్తులు హాజరై ఉంటారని ట్రస్ట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా సత్యసాయి ట్రస్టు ప్రత్యేక చర్యలు చేపట్టింది. బస్సులు ఏనుములపల్లిలోని శిల్పారామం సమీపంలో బస్సులు నిలిపివేసినప్పటికీ భక్తుల మాత్రం ఉత్సవాలను తిలకించడానికి మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి బాబా దివ్యదర్శనాన్ని కల్పించుకున్నారు.

**జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి...**

సత్యసాయిజయంతి వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , సత్య సాయి ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి పై ప్రత్యేక దృష్టి సారించి మూడు రోజులపాటు ఇక్కడే తిష్ట వేయడం సత్య సాయి బాబా పట్ల ఆయనకున్న భక్తి భావానికి నిదర్శనం. ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొని కార్యక్రమం విజయవంతంలో తమ వంతు పాత్ర పోషించారు. శనివారం రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి వచ్చిన సందర్భంగా చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ పుట్టపర్తి చేరుకొని ఇక్కడే ఉండిపోయారు. ఆదివారం కూడా కలిసి సత్య సాయి జయంతి ని కన్నుల పండుగగా నిర్వహించారు. సత్యసాయి ట్రస్ట్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, నిమిష పాండే తదితరులు మూడు నెలలుగా నిర్విరామంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ మరోవైపు అతిరథ మహారథులను ఆహ్వానించడంలో కీలకపాత్ర పోషించారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తండ్రి కొడుకులు...**

సత్యసాయి బాబా శతజయంతోత్సవాలను ఆ తండ్రి కొడుకులు విజయవంతం చేయడంలో భాగంగా పూర్తిగా పుట్టపర్తి పై దృష్టి సారించి అతిరథ మహారతులకు ఎటువంటి ఎటువంటి లోటుపాట్లు రాకుండా ట్రస్టు సభ్యులతో కలిసి సక్సెస్ చేశారు. ఆ తండ్రి కొడుకులే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు ఐటీ, మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్. ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణ వంటి ఉద్దండులు ఆధ్యాత్మిక కేంద్రానికి చేరుకున్న వారందరికీ స్వాగతం పలికి వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ట్రస్టు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ మహోత్సవాలు సక్సెస్ గా ముగియడంలో తమ మార్కులు ఇక్కడ కూడా చూపించారు.

**నిండిపోయిన హిల్ వ్యూ స్టేడియం....**

సత్య సాయి 100వ జయంతిని స్థానిక హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించడం తో ఈ వేడుకలను తిలకించడానికి ప్రపంచ నలుమూలల నుంచి సాయి భక్తులు తరలివచ్చారు. శతజయంతి ఉత్సవాలు ఉదయం 10:30 కు నిర్వహించేలా ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయగా ఉత్సవాలు తిలకించడానికి ఉదయం ఏడు గంటల నుంచే భక్తులు తరలి రావడంతో ఎనిమిది గంటలకే స్టేడియం నిండిపోయింది.

**ప్రత్యేక ఆకర్షణగా బంగారు రథం....**

ఈసారి జయంతి ఉత్సవాలకు సత్య సాయి బాబా బంగారు విగ్రహాన్ని బంగారు రథంపై ఏర్పాటు చేసి హిల్ వ్యూ స్టేడియంలో ఊరేగించారు. సాక్షాత్తు సత్య సాయి బాబా తమ కళ్ళమందు కనిపించినట్లు ఉందంటూ పలువురు భక్తులు తమ మనోగతాన్ని వెల్లడి చేయడం విశేషం. ఈ బంగారు రథాన్ని తిలకించడానికి భక్తులు పోటీపడ్డారు.

**గత పది రోజులుగా సాగిన ఉత్సవాలు....**

సత్యసాయి జయంతి ఉత్సవాలను గత పది రోజుల నుంచి సత్యసాయి ట్రస్ట్ సభ్యులు నిర్వహించారు. సాధారణంగా 18వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీ. ఏడాది మాత్రం 13వ తేదీ నుంచి ఈ సంబరాలు ప్రారంభించినట్లు అయిందని చెప్పవచ్చు. ఈసారి భక్తులు కూడా ముందుగానే తరలి రావడం కూడా వేడుకలు ప్రారంభ సూచికలు కనిపించాయి.



సేవలను గుర్తించి అంతర్జాతీయ టూరిజం అవార్డు బహుకరణ..

పునరుద్ధరణ.. సంరక్షణతో చరిత్రలో నిలిచిన డిస్కవర్ అనిల్ కుమార్

# వారసుడు

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి

అనంతపురం చెరువు కట్ట వద్దనున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. దేవాలయం ఎదుట నిర్మించిన కోనేరుకు కూడా అంతే ప్రాధాన్యత ఉంది. నేటి సాంకేతిక యుగంలో ఉన్న ఆర్కిటెక్చర్లు సైతం ఆశ్చర్యపోయేలా ఇంటర్ లింక్ టెక్నాలజీ తో.. చెరువుకు అనుసంధానం చేస్తూ.. 14వ శతాబ్దంలో నిర్మించారు. అయితే.. కాలక్రమేనా కోనేరు శిథిలావస్థకు చేరుతూ వచ్చింది. పిచ్చి మొక్కలు పెరుగుతూ.. కోనేరు అసలు రూపురేఖలే మారిపోయే పరిస్థితి దాపురించింది. దేవాలయం వద్ద ఉన్న ధ్వజస్తంభం కూడా కూలిపోయింది. ఎంతో ప్రాచీన నేపథ్యం ఉన్న ఈ దేవాలయం కోనేరు పునరుద్ధరణకు అనంతపురం మునిసిపల్ కార్యాలయంలోని కొందరు ఎలక్ట్రిక్ విభాగం సిబ్బంది ముందుకు వచ్చారు. కానీ.. వారు ఆ పనిని పూర్తి చేయలేకపోయారు.

## సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.. డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్..




14వ శతాబ్దంలో అప్పటి బుక్కరాయలు నిర్మించిన ఈ కోనేరు అత్యద్భుత నిర్మాణం. ప్రకృతి విపత్తులు ఎన్ని ఎదురైనా తట్టుకునే విధంగా అప్పట్లోనే ఈ కోనేటిని నిర్మించారు. మానవ నిర్లక్ష్యం, విధ్వంసం తప్ప ఈ కోనేటిని ఎవరు ఏమి చేయలేరు. అలాంటి కోనేటిని అనంత భావితరానికి అందించాలన్న సంకల్పంతో ముందడుగు వెయ్యగా.. ఈ ప్రయాణంలో అనంతపురం మున్సిపల్ కార్యాలయంలోని ఎలక్ట్రిక్ విభాగానికి చెందిన కొందరు సిబ్బంది, డిస్కవర్ అనంతపురం టీంకు చెందిన 70 మంది వాలంటీర్లు సహకరించడంతో ఏడు రోజుల్లో ఈ బృహత్తర కార్యక్రమం పూర్తయింది.

## ఫోటోగ్రఫీ హాబీ.. అనిల్ కుమార్ దృఢమైన సంకల్పానికి నాంది..

అనంత అందాలను.. చరిత్రను డాక్యుమెంట్ చేయాలన్న ఉద్దేశంతో తనకున్న ఫోటోగ్రఫీ హాబీ బలమైన సంకల్పానికి నాంది పలికేలా చేసింది. డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ కాశీ విశ్వేశ్వర దేవాలయ విశిష్టత గురించి తెలుసుకొని దేవాలయాన్ని సందర్శించగా.. అత్యద్భుత నిర్మాణ



14వ శతాబ్దపు కాశీ విశ్వేశ్వర స్వామి కోనేరు..

టెక్నాలజీతో నిర్మించిన కోనేరు ఆయన్ను ఎంతో కటి పడేసింది. ఎలాగైనా సరే ఆ కోనేరును పునరుద్ధరించాలన్న సంకల్పంతో పురావస్తు, దేవాదాయ శాఖ అధికారులను సంప్రదించారు. వివిధ సందర్భాల్లో ఈమెయిల్ ద్వారా కూడా విన్నవించారు. అయినా.. ఫలితం లేకుండా పోవడంతో సొంత నిధులను వ్యయం చేసిన ఈ కోనేరును పునరుద్ధరించారు. అంతేకాదు కోనేరు అడుగుభాగానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అక్కడ నుండి బోర్ వేయించారు. దాదాపు 200 అడుగుల తర్వాత నీరు పడటంతో మోటర్ అమర్చి కోనేరుకు రంగులు వేయించి, 14వ శతాబ్దపు అద్భుత కట్టడాన్ని పునరుద్ధరించి అనంత భావితరానికి కానుకగా అనిల్ కుమార్ ఇచ్చారు.

## అనిల్ కుమార్ సేవలను గుర్తించి అంతర్జాతీయ టూరిజం అవార్డు బహుకరణ..



ప్రపంచ టూరిజం డే సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం ఒక దేశంలో వేడుకలు నిర్వహించడం అలవాయితీ. గత ఏడాది భారతదేశంలోని హైదరాబాద్ లో ఈ వేడుకలు నిర్వహించగా.. 14వ శతాబ్దపు కోనేరు పునరుద్ధరణ సంరక్షణకు డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ టూరిజం శాఖ మంత్రి జూపల్లి చేతుల మీదుగా ప్రపంచ టూరిజం అవార్డును అందించారు. డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ చేస్తున్న సేవలకు ఈ అవార్డు ఓ మణితునక మాత్రమే.

ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కథనం..






# ఘనంగా శతజయంతి బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న అతిరథ మహారథులు
- హాజరైన ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రులు,మంత్రులు ట్రస్ట్ సభ్యులు

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో భాగంగా... ఆదివారం పుట్టపర్తి పట్టణంలోని హిల్ వ్యూ స్టేడియంలో అద్భుత ఏర్పాట్లతో.. ఆధ్యాత్మిక శోభ, శ్రీ సత్యసాయి బాబా శత వర్ష బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భారత ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, వైద్యారోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్య ఎంపీ పార్థసారథీ, శాసనసభ్యురాలు పల్లె సింధురారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.











## నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులుగా రంగనాథ్ నియామకం.



హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ రైతులు.

మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా 17 అనుబంధ కమిటీల అధ్యక్షుల నియామకంలో భాగంగా మండల పరిధిలోని దిగువచంపల్లి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు రంగనాథ్ కు నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులుగా పార్టీ అధిష్ఠానం నియమించడం పట్ల స్థానిక గ్రామ నాయకులు, ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు రంగనాథ్ మాట్లాడుతూ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుకు అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగానపల్లిలో భగవాన్ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోగల నాగానపల్లి గ్రామంలో శ్రీ భగవాన్ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా గ్రామస్తులు జరుపు కున్నారు ఈ కార్యక్రమానికి అతిథిగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ పాల్గొన్నారు ఆయన మొ దట సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు అనంతరం ప్రజలతో మాట్లాడుతూ బాబా చేసిన సేవలు వినలేనివని కొనిఅ దారు నీరు లేక ప్రజలు అల్లాడుతున్న సమయంలో ఆయన ప్రతి గ్రామంలో నూ కావలసిన చోటు అంత నీరు అందించి ప్రజలకు సేవ చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## మాజీ సీఎంని కలిసిన బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు



హిందూపురం మేజర్ న్యూస్: బెంగళూరు నగరంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి బిసి సెల్ అధ్యక్షులు మానేపల్లి రామాంజనేయులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెంగళూరు నగరంలో రామాంజనేయులు ని వైయస్ జగన్ ఆత్మీయంగా పలకరించి నియోజకవర్గం రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు సైనికులుగా పనిచేస్తే పార్టీలో మంచి భవిష్యత్తు ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ ని బలోపేతం చేయాలని వైఎస్ జగన్ సూచించారు.

## నియోజకవర్గ తెదేపా అనుబంధ కమిటీలో మండల నాయకులు

అమరాపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్టీ నాయకుల సేవలను గుర్తించి కష్టపడ్డ వారికి ప్రతిఫలం దక్కుతుందని, ఎవరైతే పార్టీకు విధేయులై పార్టీ క్రమశిక్షణను అలవర్చుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధుల యొక్క సూచనలు సలహాలను ప్రజల్లోకి తీసుకెళ్తుతూ ప్రజా సమస్యలను తెలుసుకొంటూ వారికి తగిన సత్కారంగా నియోజకవర్గ కమిటీలోను అవకాశం కల్పించడం తెలుగుదేశం పార్టీకి అభినందనలు తెలియజేశారు. వివరాల్లోకెళితే అమరాపురం మండలం చిట్నడుకు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మహాలింగప్ప కు నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షులుగా, టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా మంజన్న, టి ఎన్ టి యు సి అఫీషియల్ స్పోక్ పర్సన్ గా కె ఎన్ నాగభూషణ్, అలాగే వీరాపురం గ్రామ బీటీ చెన్నప్ప ఎస్సి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగాను, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శకునప్ప, ఎస్సీ సెల్ అఫీషియల్ స్పోక్ పర్సన్ గా మాజీ సర్పంచ్ నిద్ర గట్ట హనుమంతరాయకు, ఎస్సీ సెల్ సెక్రటరీగా ఆగ్రహారం ధనుంజయ లను నియమించడం పట్ల మండలంలోని సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## 32వార్డులో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి హాజరైన

వైసిపి ఇంచార్జ్ టిఎన్ దీపిక బ్రహ్మరథం పట్టిన ప్రజలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని 32వ వార్డు అహ్మద్ నగర్ లో రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి హిందూపురం వైఎస్ఆర్ నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్ దీపికకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోందని జగన్ 2.0 కి రథసారథులు కార్యకర్తలే అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం వార్డులలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో





స్థానిక వార్డు ఇన్చార్జ్ హుమాయున్, టౌన్ కన్వీనర్ మన్సూర్, కౌన్సిలర్ ఆసిఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి ఫరూక్, నియోజకవర్గ యూత్ వింగ్ ప్రెసిడెంట్ మనోజ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ సలాం, నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కదిరీష్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రహమత్, వార్డు ఇన్చార్జ్ అయూబ్ బేగ్, స్థానిక నాయకులు నూరు, జుబైర్, హారూన్, దాదు, బాబా, సుహైల్, గౌస్, సల్మాన్, అమర్, ముజామిల్, నద్దు, ఉమ్రా, అల్ఫాజ్, ఇమ్రాన్, ఆఫ్రిద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పన్ను ఎగవేతదారులను అరికట్టాలి

- చట్టాలు సమాజ శ్రేయోభిలాష కోసం సమర్థంగా అమలు చేయాలి

- నాసిన్ వద్ద సివిల్ సర్వీస్ ట్రైనీలో ఉపరాష్ట్రపతి

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: భారతదేశంలో పరోక్ష పన్ను వ్యవస్థను క్రమబద్ధీకరించి పన్ను ఎగవేతదారులను అరికట్టి చట్టాలు సమాజాభివృద్ధికి సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సివిల్ సర్వీసుల పై ఎంతైనా ఉందని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి ఆదివారం సత్యసాయిజిల్లా గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద గల నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్,పరోక్షపన్నులు మరియు మాదకద్రవ్యాలు (నాసిన్) లో వివిధ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగించారు.కేవలం 'వ్యక్తిగత శ్రేష్ఠత' కంటే 'జట్టు శ్రేష్ఠత' లక్ష్యంగా పనిచేయాలని ఆయన ట్రైనింగ్ ఐఏఎస్ లను కోరారు. 2024లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాలసముద్రంలో కొత్తగా నిర్మించిన నాసిన్ నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, భారతదేశ కస్టమ్స్ మరియు జీఎస్టి పరిపాలనకు సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా నాసిన్ ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం వలసరాజ్యాల భారతదేశాన్ని బలమైన, వికసిత్ మరియు ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చడానికి పునాది వేసిందని ఆయన అన్నారు. 2026లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. సృష్టి మరియు సంపద పంపిణీ రెండూ సమానంగా ముఖ్యమైనవని ఆయన అన్నారు, మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ సంపద సృష్టి మరియు జాతీయ పురోగతి కోసం సంపద పంపిణీ రెండింటిపై బలమైన ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు. వికసిత్ భారత్ ఏ2047 దార్శనికతను సాకారం చేసుకోవడంలో పౌర సేవకుల పాత్ర , దేశ అభివృద్ధి ప్రయాణం చివరి మైలు డెలివరీ మరియు సమ్మిళిత వృద్ధి చుట్టూ కేంద్రీకృతమై ఉందని ఆయన అన్నారు. వ్యక్తిగత శ్రేష్ఠత కంటే జట్టు శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రొబేషనర్లను ప్రోత్సహించారు. ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతుందని, అందువల్ల అధికారులు కొత్త అవసరాలను తీర్చడానికి తమను తాము నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన పారదర్శకత మరియు పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్ మరియు బ్లాక్‌చెయిన్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించాలని ఆయన అధికారులను ప్రోత్సహించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఐ జి ఓ టి కర్మయోగిని "అద్భుతమైన వేదిక"గా ఆయన అభివర్ణించారు. దాదాపు 12 లక్షల మంది %ఖూరాజ% అభ్యర్థులలో, ప్రతి సంవత్సరం కేవలం 1,000 మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారన్నారు. 140 కోట్ల మందిలో, వారు ఇప్పుడు సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకురావడానికి అరుదైన అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి కార్యదర్శి శ్రీ అమిత్ ఖరే, డైరెక్టర్ జనరల్, నాసిన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం మరియు ఇతర ప్రముఖుల పాల్గొన్నారు.

## తాడిమర్రిలో బాలాజీ వైన్స్ దగ్ధం రూ.30 లక్షల నష్టం ?



తాడిమర్రి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శనివారం సుమారు రాత్రి 11 .30 గంటల తర్వాత సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో బాలాజీ వైన్స్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో షాప్‌లోని మద్యం, ఇతర సామగ్రి కాలిపోయి సుమారు ?20 లక్షల నుంచి ?30 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని ప్రాథమిక అంచనా. శనివారం రాత్రి సుమారు 11. 30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బాలాజీ వైన్స్ నుండి దట్టమైన పొగ, మంటలు వస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే వైన్స్ దుకాణం నిర్వాహకులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నిర్వాహకులు, స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు షాప్ లోపల భారీగా మంటలు ఎగసిపడుతుండటాన్ని గమనించి, వాటిని ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే, మంటలు అప్పటికే షాప్ అంతా వ్యాపించడంతో పరిస్థితి అదుపు తప్పింది. అయితే ఫైర్ ఇంజిన్ సిబ్బంది వచ్చే సమయానికి పూర్తిగా కాలిపోయింది . ఆగంతకుల పనేనా? ఈ ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఎవరైనా ఆగంతకులు కావాలనే నిప్పు పెట్టారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టే అవకాశం ఉంది . జరిగిన నష్టం విలువ రూ.30 లక్షల వరకు ఉంటుందని వైన్స్ నిర్వాహకులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తాము అని ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలు.



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని మధుగిరి ప్రధాన రహదారిలో ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో యువకుడుకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన బాటసారులు హుటాహు టిన 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ యువకుని పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ఆరోమా హస్పిటల్ ఛాంబర్స్ ను ప్రారంభించిన నిమ్మల శ్రీధర్



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్ లో అరోమ హెల్త్ కేర్ నందు నూతన ఛాంబర్స్ ను తెదేపా యువ నాయకుడు శ్రీధర్ ప్రారంభం చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి పురస్కరించుకొని పీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బొగ్గు సురేష్ ఆహ్వానం మేరకు అరోమ హెల్త్ కేర్ నందు దంత చికిత్సకు సంబంధించిన చాంబర్ అలాగే ఆయుర్వేదం చికిత్సకు సంబంధించిన చాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కంటి సమస్యలు ఉన్న వారికి ఉచిత కంటి పరీక్షలు చేసి అందుకు సంబంధించిన కంటి అద్దాలు శ్రీధర్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నడయాడే దైవం శ్రీ సత్యసాయి బాబా

## మండల వ్యాప్తంగా ఘనంగా సాయి జయంతి వేడుకలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవాళికి ఆధ్యాత్మిక జ్ఞానం, సేవాగుణం, ప్రేమ తత్వం, లక్షలాది మంది దాహార్తి తీర్చి, నిరుపేదలకు నాణ్యమైన విద్యా వైద్య సేవలు అందిస్తూ ప్రపంచ స్థాయిలో ఆదర్శమూర్తిగా నడయాడే దైవంగా పుట్టపర్తి సత్య సాయిబాబా నిలిచిపోయారని పలువురు సాయి భక్తులు పేర్కొన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా గల సాయి సేవకులు భక్తులు ప్రజలు కార్మికులు అత్యంత భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. స్థానిక సత్య సాయి రక్షిత మంచి నీటి పథకం సంపు వద్ద సత్యసాయి రక్షిత మంచినీటి పథకం కార్మికులు బాబా చిత్ర పటాన్ని ఆవిష్కరించి సర్పంచ్ లక్ష్మీదేవి చెండ్రాయుడు ఆధ్వ ర్యంలో భక్తిశ్రద్ధలతో జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనం తరం మిఠాయిలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధి లోని మలకవేముల క్రాస్ లో సాయి భక్తులు సన్నిపిరాళ్ల సాయినాథ్ బాబు ఆధ్వర్యంలో బాబా చిత్రపటాన్ని ఆవిష్కరించి బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నాథ్ బాబు, మలక వేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి మల్లికార్జున మాట్లాడుతూ సత్య సాయి బాబా ఆశీర్వచనాలతో సత్యసాయి ట్రస్టు ద్వారా నిరుపేదలకు నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలను, సత్య సాయి రక్షిత మంచినీటి పథకం ద్వారా లక్షలాది



కుటుంబాలకు తాగు నీరు ఉచితంగా అందిస్తోందన్నారు. సత్యసాయి శత జయంతి సందర్భంగా బాలికా వికాసానికి వారి సంరక్షణ నిమిత్తం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిల కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కు గ్రామమైన పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా ఆధ్యాత్మిక బోధనలు, సేవ, శాంతి మార్గాల ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి సేవకులు సేవలు అందిస్తున్నారన్నారు.సత్యసాయి సేవలు , బోధనలను ప్రతి ఒక్కరూ అనుకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా సేవకులు భక్తులు, ప్రజలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వీధి రోడ్డు సమస్యకు పరిష్కారం

**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని వలిసాబ్ రోడ్డు 29వ వార్డు అబ్దుల్ కలాం స్ట్రీట్ రోడ్డు సమస్యకు చివరికి పరిష్కారం లభించింది. కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్డు పనులు పూర్తి కావడంతో స్థానికులలో ఆనందం వెల్లివిరిసింది. ప్రజల ఆవేదనను గమనించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు సమస్య పరిష్కారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పలు సార్లు చర్చలు జరిపారు. అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ రోడ్డు సమస్య పై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీసుకెళ్లడం జరిగింది. దీర్ఘకాలంగా రోడ్డు లేని కారణంగా వర్షాకాలం లో ఇళ్లలోకి నీరు చేరడం, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి సమస్యలు ప్రజల జీవితాలను ప్రభావితం చేశాయి. ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం ప్రజలకు ఊరట కలిగించింది. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, డైమండ్ ఇర్ఫాన్, తెలుగుదేశం స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాసీం, పిచ్చిలి శంకర్, కదిరి మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ కైఫ్, ప్రధాన కార్యదర్శి అజిముల్లా అర్బాజ్ , ఇమ్రాన్, నాయకులు ఉన్నారు.





## గ్రామ పంచాయతీల కార్యదర్శులకు పదోన్నతుల్లో అన్యాయం

### న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం ఓఎస్డి కి వినతి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన జి ఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతు తుల విషయంలో జోన్ 4 నందు ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తీవ్ర అన్యాయం జరిగిం దని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్ డి వెంకటకృష్ణ ను ఆదివారం పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం. ప్రమోషన్స్ లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు కోటా వారికి ఇవ్వకుండా మినిస్టీరియల్ స్టాఫ్ కు 80 శాతం ఇవ్వడంతో మాకు చాలా అన్యాయం జరిగిందని వారి దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శులకి రావాల్సిన పర్సంటేజ్ ప్రకారం పదోన్నతులు మాకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పంచాయతీ కార్యదర్శులు లేని పక్షంలో గ్రేడ్ – 2 వారికి ప్రమోషన్ ఇవ్వాలని లేదా అడహక్ ద్వారా డిప్యూటీ ఎంపీడీవో గా ప్రమోషన్ల నియ మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామ్మో హన్, శ్రీ సత్య సాయి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు విజయ్, భాస్కర్ ,గోపీనాథ్, రమణ, సూర్యచంద్ర రెడ్డి, కేదార్, ఇర్ఫాన్, విజయ నాయక్ . మహమ్మద్ బేగ్, భాష మధు, ఉస్మాన్, మస్తాన్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి

### ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు




**మడకశిర, రూరల్ న్యూస్:** ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ క్రిష్టప్ప ఆధ్వర్యంలో మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో ఆదివారం" నిషా ముక్తి భారత్ అభియాన్" అనే అంశంలో భాగంగా మత్తు వద్దు జీవితం ముద్దు అనే నినాదంతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గంజాయి గుట్కావంటి మత్తు పదార్థాల పై ప్రజలకు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ, మెలవాయి గ్రామంలో గత వారం రోజుల నుండి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చివరి రోజైన ఆదివారం శిబిరం ముగింపు కార్యక్రమం లో భాగంగా చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. గ్రామ ప్రజలు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వలన ప్రజల జీవితాలు నాశనం అయి కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయన్నారు. కాబట్టి ప్రజలు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబాలతో సంతోషకరమైన జీవితాలను గడపాలని ఆయన ప్రజలకు సూచించారు.



## కళింగర పంట ధ్వంసం చేయడంతో రైతు స్టేషన్లో ఫిర్యాదు

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కురు సొంగనపల్లి పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు జుంజప్ప కు చెందిన పొలంలో రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కళింగర పంటను ధ్వంసం చేసినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తన రెండు ఎకరాల పొలంలో లక్ష రూపాయలు ఖర్చు చేసి కళింగర పంటను సాగు చేశానని,తనకు గిట్టని వారు తన పొలంలో పంట పైరు ఏపుగా బాగా పెరగడంతో చూసి తట్టుకోలేక 10 సాళ్ల కళింగ పైర్లను పీకేశారని రైతు జుంజప్ప ఆవేదన వ్యక్తం చేశాడు. తమ గ్రామంలో ఇలాంటి విష సంస్కృతి ఎప్పుడు లేదని పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు జుం జప్ప కోరాడు.

## కదిరి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబుని కోరిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొంటుండగా.. ఆదివారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యమంత్రిని కలవడం జరిగింది. సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆత్మీయతగా పలుకరించారు. సందర్భంగా ముఖ్యమంత్రి కి కదిరి నియోజకవర్గ అభివృద్ధిపై వివరించడంతో పాటు సమస్యలు పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని సీఎం ను కోరారు.

## 8వ రోజు అయ్యప్ప మాలధారులకు అన్నదానం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానం లో ఆదివారం 8వ రోజు టిన్నూ మల్లికార్జున్ రెడ్డి దంపతులు, కుసుమవారి పల్లి గోవర్ధన్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి 478 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా టిన్నూ మల్లికార్జున్ రెడ్డి దంపతులు, కుసు మవారిపల్లి గోవర్ధన్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా పుట్టపర్తి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని ఆదివారం ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు పుట్టపర్తి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా స్వాగతం పలికారు.

## డాక్టర్ ముక్తియార్ భాషకు సత్యసాయి సేవా ట్రస్ట్ ఘన సన్మానం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దపల్లికి చెందిన బీజేపీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ బోర్డు సభ్యులు డాక్టర్ ముక్తియార్ భాషా సామాజిక సేవ లను గుర్తిస్తూ, పుట్ట పర్తిలో ఆదివారం శ్రీ సత్యసాయి సేవ ట్రస్ట్ సభ్యులు దృశ్యాలువా కప్పి, మెమెంటోను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలతో పాటు పేద విద్యార్థుల విద్య కోసం అవసరమైన ఆర్థిక సేవలందించడంలో డాక్టర్ ముక్తి యార్ భాష చూపిన తపన, సేవాభావం అభినందనీయమని తెలిపారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆయన సేవలకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వ హించినట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో ముక్తి యార్ భాషయూత్, శ్రీసత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న కుమార్తె వివాహ వేడుక లో గుడిబండ జడ్పిటిసి: భూతరాజు



**గుడిబండ మేజర్ న్యూస్:–** అనంతపురం పట్టణం లో రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న రాజశేఖర్ రెడ్డి కుమార్తె మోక్షిత రెడ్డి వివాహ వేడుక ఘనంగా జరిగింది ఈ వేడుక కు రాజకీయ ప్రముఖులు,ఉమ్మడి అనంతపురం జిల్లా వైస్సార్సీపీ సమన్వయకర్తలు, జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,బంధుమిత్రులు హాజరయ్యారు ఈ శుభకార్యానికి మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం "వైస్సార్సీపీ జడ్పిటిసి బి.ఎన్. భూతరాజు" మండల వైసీపీ నాయకులు వివాహానికి హాజరయ్యా, వధూవరులనూ ఆశీర్వదించారు.

# స్వర్ణరథంపై సత్యసాయి దివ్యదర్శనం

- పరవశింపజేసిన భక్తుల హృదయాలు
- భక్తులను మంత్రముగ్ధులను చేసిన స్వర్ణరథం






**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి మహోత్సవాలు లక్షలాదిమంది భక్తాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి జయంతి మానవాళి చరిత్రలో ఒక దివ్య మైలురాయిగా నిలుస్తోంది. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతిని ప్రశాంతి నిలయం భక్తి, ఆనందం తో వేడుకగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి హిల్ వ్యూ స్టేడియంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శక్తివంతమైన వేద పారాయణం, నాదస్వర ధ్వనులు, వాద్యవృందం నాదంతో కళకళలాడిన స్వర్ణ రథోత్సవం ధార్మిక శోభతో ప్రారంభించారు. ప్రఖ్యాత తబలా మాంత్రికుడు శివమణి వాద్య నాదం ఈ శోభకు మరింత అందం చేకూర్చినట్లయింది.



భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రపంచంలోని అనేక దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు తమ ప్రత్యేక సాంస్కృతిక ఆరాధనలతో భగవాన్‌కు మహామంగళారతిగా శ్రద్ధాంజలి ఘటించారు. మూడు ప్రధాన ఆధ్యాత్మిక విభాగాలువేదం వింగ్, నగర సంకీర్తన వింగ్, భజన వింగ్ఒకే వేదికపై ఆధ్యాత్మిక ఏకత్వాన్ని ప్రతిబింబించాయి. జ్యోతి ధ్యానం, వాహిని సుధామృతం, బాలవికాస్ విద్యార్థుల విలువల ఆధారిత కార్యక్రమాలు, సేవా విభాగం చేపట్టిన నారాయణ సేవ, ప్రేమ తరువు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భగవాన్ ప్రేమతో "అమ్మ పిల్లలు" అని పిలిచే ప్రశాంతి సేవాదళం భద్రత మరియు శ్రద్ధతో సేవలు అందించింది. భక్తి ఊరించి, హృదయాలను పరవశింపజేస్తూ స్వర్ణ రథం దర్శనమిచ్చింది. స్వర్ణ రథంపై దివ్య కాంతులతో విరాజిల్లుతున్న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా దివ్య దర్శనం అందిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ప్రముఖ గాయకుడు మనూ ఆలపించిన "కదిలినిది కదిలినిది స్వర్ణ రథం" గీతానికి శివమణి వాద్య మేళం చేర్చి ఆ దృశ్యం మరింత ఆకాశమయమైంది.

# ఆసుపత్రిలో నో స్టాక్..

- అందుబాటులో లేని పల్స్ ఆక్సి మీటర్..
- కనిపించని సెక్షన్ ఆపరేటర్స్
- నేబిలైజర్ కూడా లేని దౌర్భాగ్యం
- ఓ2 బెడ్ల కోసం వెతుక్కోవాల్సిన దుర్భర పరిస్థితి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా దుస్థితి




**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 23:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో అదనంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సొంత జిల్లా అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనీస వైద్య సదుపాయాలను కల్పించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి జిల్లాలో నెలకొని ఉంది. కేవలం ప్రజలను మభ్య పెట్టేందుకు రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని ప్రగల్భాలు పలకడం తప్ప కనీసం వైద్య సదుపాయాలను కల్పించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి జిల్లాలో నెలకొని ఉంది. ఆయన ఉంటే అన్నీ సాధ్యమవుతాయని చెప్పుకోవడమే తప్ప కనీసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆక్సి మీటర్ కూడా లేని దౌర్భాగ్యంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కొనసాగుతోంది.

**అధికంగా అడిగితే నో స్టాక్**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోజువారిగా మూడువేల మంది పేషంట్ లు వస్తున్నారని చెబుతున్నారు. కానీ వారికి అందించాల్సిన వైద్య సదుపాయాలలో మాత్రం కనీసం 500 మందికి కూడా అందించలేని పరిస్థితి నెలకొంది. అత్యవసర వైద్య విభాగానికి సంబంధించి అందించే సదుపాయాలలో అవసరమని సంబంధిత ఫార్మసీ కి నివేదికలు పంపితే నో స్టాక్ అంటూ నివేదికలు చూపుతున్నారు. కానీ వాటిని మాత్రం అందించకుండా చోద్యం చూస్తున్నారు.





ఈ చిత్రంలో చూస్తున్న ఆక్సి మీటర్ ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత మురికిగా అందులో పాచి చేరుకొని ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడి వైద్యాధికారులు మాత్రం ఏ చిన్న వసతి కావాలన్నా దాతల వైపు చూడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉంది. ఆసుపత్రికి వస్తున్న నిధులను కాల్ చేయడంలో ఆరితేరిన ప్రస్తుత అధికారులు వాటిని అందించేందుకు ఏకంగా తాతల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంకా ఎన్ని రోజులని ఇలా ఇతరులపై ఆధారపడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## లోకల్ పర్చేజ్ లో కొనుగోలుకు అవకాశం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర విభాగానికి సంబంధించి లోకల్ పర్చేజ్ ద్వారా వాటిని కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. దీనికి సంబంధించి ప్రతినెల తొమ్మిది లక్షలకు పైబడి లోకల్ పర్చేజ్ ద్వారా మందులను కొనుగోలు చేస్తున్నారని నివేదికలు చెబుతున్నాయి. కానీ ఇలా రోగికి అత్యవసరమైన వాటిని కొనుగోలు చేసేందుకు అధికారులు వెనకాడుతున్నారని విమర్శిస్తున్నారు. దీంతో వారు తమ చేతులను దులుపుకునేందుకు అధికంగా ప్రశ్నిస్తే నో స్టాక్ అని తెలుపుతూ నిసిగ్గుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో నిధులు ఉన్నా కూడా కేవలం దాతల వైపు కన్ను పెట్టి చూడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చొరవతో ఆసుపత్రిని రక్షించండి అంటూ వేడుకుంటున్నారు.

## కనీస వైద్య సేవలు కరువు..

రాష్ట్రంలోని అత్యంత కరువు జిల్లాగా పేరొందిన అనంతపురం జిల్లాకు ఉమ్మడి జిల్లాకు సంబంధించి ముగ్గురు మంత్రులను రాష్ట్ర క్యాబినెట్లో చోటు కల్పించారు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ నియోజకవర్గాలలోని ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా వారు రావాల్సింది అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికే........ కానీ ఈ ఆసుపత్రిలో కనీస వైద్య సేవలను అందించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. కేవలం మభ్యపెడుతూ రోజులు గడుపుతున్నారే తప్ప ఆసుపత్రికి అవసరమైన ఏ చిన్న అవసరాన్ని కూడా తీర్చలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అందుబాటులో లేని పల్స్ ఆక్సి మీటర్లు ఒకవైపు వేధిస్తుండగా, మరోవైపు సెక్షన్ ఆపరేటర్స్ కూడా అందుబాటులో లేవు. నేబిలైజర్ కూడా అందుబాటులో లేదని, అత్యవసర సమయంలో ఓ2 బెడ్ల కోసం వెతుక్కోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి జిల్లా కేంద్రంలో నెలకొంది. తప్పని పరిస్థితుల్లో పేదలు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ వైద్యం అందుబాటులో లేదని చెబితే వారు చెప్పిన మాటలను వినాల్సిందే తప్ప ఏ మాత్రం ఎదురు చెప్పలేని దౌర్భాగ్యమైన అవసరం వారిది గా భావించి ఇక్కడి వైద్యులు చేస్తున్న వైద్యాన్ని నమ్ముకొని తమ జీవితాలను గడిపేస్తున్నారు. కేవలం మాటలకు మాత్రమే పరిమితమవుతున్న ఇటు అధికార యంత్రాంగం అటు అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116




## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన మంత్రులు జిల్లా కలెక్టర్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు ఆదివారం పుట్టపర్తి విమానాశ్రయానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేరుకోగా.. ముఖ్యమంత్రి రేవంత్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ లు ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా భారత స్తూపం ను బహుమతిగా అందించిన మంత్రి సవితమ్మ అందజేశారు. అలాగే ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, 13వ నెహ్రూ యువకేంద్ర జాతీయ కౌన్సిల్ సభ్యులు, బీజేపీ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## గుంతను పూడ్చిన అధికారులు

సూర్య ఎఫెక్ట్

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని టవర్ క్లాక్ సమీపంలో రోడ్డు మధ్యలో పెద్ద గుంత పడింది. ఈ కారణంగా వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై నేటి దినపత్రిక సూర్యలో కథనం ను ప్రచురించడం జరిగింది. స్పందించిన మున్సిపల్, ఆర్ఎంపీ అధికారులు గుంత పడిన ప్రదేశంలో కంకర, సిమెంట్ వేసి గుంతను పూడ్చుడంతో వాహనదారుల సమస్య తీరింది.



# రైతన్న... మీకోసం... కార్యక్రమానికి సహకరించండి

## - ఏవో శ్యాంసుందర్ రెడ్డి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ నుంచి రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. "రైతన్న- మీకోసం" కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితోపాటు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు కలిసి ప్రతిరోజు 90 కుటుంబాలను కలిసి వారికి పంచ సూత్రాలను తెలియజేసేదరు. అగ్రిటెక్ పైన అవగాహన కలుగజేసి ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం రసాయనిక ఎరువులు పురుగు మందులు అధికంగా వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించడం సేంద్రీయ ఉత్పత్తులకు విదేశాల్లో ఉన్న డిమాండ్ గురించి తెలియజేయడం జరుగుతుంది . ఏపీ ఏఐఎంఎస్ అనే ఒక యాప్న దీనికోసం ఏర్పాటు చేయడం ఈ యాప్ లో రోజు 90 కుటుంబాల చొప్పున కలిసి వారి కుటుంబ ఫోటో ను అప్లోడ్ చేసేదరు. ఈ కార్యక్రమం ఈనెల 29 వరకు జరగనుండగా డిసెంబర్ 3న రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిశ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.

# వైభవంగా శ్రీసత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఈరోజు శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభంలో భక్తులు మొదటగా శ్రీ తూర్పుముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి శ్రీ సత్యసాయిబాబా వారి చిత్రపటాన్ని భక్తులు మారుతి చేత బట్టి, సాయి పాదుకలు తీసుకొని గ్రామోత్సవం అమ్మవారి శాల వరకు ఊరేగింపుగా సాగారు. అనంతరం ప్రధాన రహదారి గుండా ఊరేగింపు వీరభద్రస్వామి దేవాలయం వరకు చేరింది. తరువాత ప్రధాన రహదారిలో సత్యసాయిబాబా వారి చిత్రపటానికి టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భజనలతో, భక్తిపారాయణలతో ఉత్సవాలు మరింత వైభవంగా అలరించాయి. అదేవిదంగా సత్యసాయి వాటర్ ట్యాంక్ వద్ద అన్నధానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి కన్వీనర్ బూరిశెట్టి శంకరనారాయణ, గుప్త, బండారు బద్రీనాథ్ గుప్తా , చిన్నారి, బండారు అతుల్య శెట్టి , ముంటి మడుగు మారుతి, వీరబొమ్మ సత్యనారాయణ, సురేంద్ర, పిల్లలు, మహిళలు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు తాడిమర్రిలో భక్తిమయ వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.



# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని లత్తవరం గ్రామంలో కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం భక్త కనకదాసు వేడుకల్లో భాగంగా ఆయన శిలా విగ్రహాన్ని గ్రామంలో ప్రత్యేక ట్రాక్టర్ లో ఉంచి ఊరేగించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. కురుబ సంఘం ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోదుపాటి గోవిందప్ప మాట్లాడుతూ భక్త కనకదాసు కీర్తనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకొని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సమన్వయంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం గ్రామ కురుబ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మతోన్మాదంతో.. ప్రజాస్వామ్యానికి ముప్పు

## -తంజీమ్ ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. జాఫర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదంతో.. ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడే పరిస్థితిలు నెలకొన్నాయిని తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. జాఫర్ విమర్శించారు.సిపిఐ 25వ రాష్ట్ర మహాసభల సందర్భంగా మైనారిటీ విభాగం -ఆల్ ఇండియా తంజీమ్-ఏ-ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సీ జాఫర్ ను ఆదివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మైనార్టీస్ , యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ , ఆల్ ఇండియా తంజీమ్-ఏ-ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు బాబాషా అధ్యక్షతన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని, బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెట్టి "విభజించి పాలించే" విధానాలను కొనసాగిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగ సంస్థలు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే ముట్టుగుంపుల ఆధీనంలోకి వెళ్లడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు ఏర్పడుతోందన్నారు.ప్రతి ఎన్నికల ముందు అల్లర్లు, బాంబు దాడులు జరగడం సహజం కావడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం నిలబడి పోరాడాల్సిన అవసరం ఉందని హైలైట్ చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్రలేని బీజేపీ-ఆర్ఎస్ఎస్ ఈ రోజు దేశభక్తిని బోధించడం విచిత్రమని, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను అవమానించే ధోరణి పెరుగుతోందని కామ్రేడ్ జాఫర్ ర్శించారు. ప్రశ్నించే ప్రజలపై దాడులు పెరగడం దేశం ఎదుర్కొంటున్న అత్యంత పెద్ద ప్రమాదమని అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆల్ ఇండియా తంజీమ్-ఏ-ఇన్సాఫ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతం చేస్తూ, పౌర హక్కులు, సామాజిక న్యాయం, మత సహనాన్ని కాపాడేందుకు విస్తృత పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో డి. జగదీష్, సి. మల్లికార్జున, దాదా గాంధీ, జి. సంతోష్ కుమార్, సాకే హరి, లింగమయ్య, అల్లి పిరా, చాంద్ బాషా, మున్నా, రాజు, జానకి, మేహమూదా, యశోదమ్మ, ఖలీల్, జకరియా, జాకీర్ హుస్సేన్, మెహఫిల్ తాజ్, ఐ ఎం ఎం బాషా, టిప్పు జాకీర్, అమ్మా షేక్షా, హాఫిజ్ మహమూద్, ఖాజీ జాహిద్ హుస్సేనీ, డా. మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# సిరిధాన్యాలతో దీర్ఘకాలిక రోగ్యాలనివారణ సాధ్యం...

## డా"ఖాదర్ వలి

**కుందుర్పి(మేజర్ న్యూస్)** సిరి ధాన్యాలు తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు సైతం నివారణ ఉందని ప్రముఖ ఆహార,ఆరోగ్య నిపుణులు, మిల్లెట్ మ్యాన్ఆఫ్ఇండియా, పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలి పేర్కొన్నారు. కుందుర్పి మండలవ్యాప్తంగా అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలపరిధిలోని ఎనుముల దొడ్డిలో ఆదివారం సాయంత్రం సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం" అనే అవగాహన కార్యక్రమం ఎస్ కె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.సమాజం క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,ప్రముఖ గాయకుడు ఎస్.కె లెనిన్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఖాదర్ వలీ,ప్రముఖరచయిత్రి శశికళ, గేట్స్ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధి శ్రీవాణి,ప్రొఫెసర్ గంగిరెడ్డిలు ముఖ్యఅతిథులు గాహాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కుందుర్పి మండలంలో విద్యార్థులను,ప్రజలు చైతన్యవంతులు చేయటానికి ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ అనేక మంచి కార్యక్రమాలు చేపట్టడం సంతోషం అన్నారు. లెనిన్ గత మూడు సంవత్సరాల క్రితం కుందుర్పిలో చేపట్టిన విలువలబడుల మహోన్నత కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐఏఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ,చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను తాకి వారు కూడా గెలవల బడులు ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు కూడా నివారణ ఉందన్నారు. ప్రతివ్యక్తి చిరుధాన్యాలు క్రమబద్ధంగా వాడటంవల్ల వారికున్న అనారోగ్య సమస్యలు ఒకటొకటిగా తొలగిపోతాయిన్నారు ప్రతివ్యక్తి చిరుధాన్యాల ఆహారం భుజించడానికి అలవాటు పడాలన్నారు. అనేకరకాల ఆకుల ద్వారా కషాయం తీసి తాగటం వల్ల రోగాలను నివారించవచ్చుని,అంబలి తాగటంవల్ల వ్యక్తి ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు బొమ్మలింగ,జగదీష్, కోఆర్డినేటర్లు శ్రీకాంత్,దిలీప్ విలువల బడుల ఉపాధ్యాయులు నాగరాజు, గ్రామపెద్దలు విలువలబడి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు



## రెండు వందల రకాలకు పైగా నైవేద్యాలు సమర్పణ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో పాండురంగ నగర్ లోనీ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదినోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సత్యసాయి నిలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 200రకాలకు పైగా నైవేద్యాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా విభాగం కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, సేవాసమితి కన్వీనర్ శ్రీకాంత్ సత్యసాయి భక్తులకు స్వామివారి జీవిత చరిత్ర శ్రీ సత్య సాయి బాబా ప్రేమ, సేవ, నైతికత, మరియు ఆధ్యాత్మికతను భక్తులకు బోధించారు. సత్యసాయి భజన బృందాలు బాబా భక్తి పాటలతో ఆరించి వారి భక్తిని చాటుకున్నారు. అనంతరం ప్రారంభించిన శ్రీ సత్య సాయి బాలవికాస్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేకమందికి సేవ చేశారన్నారు. ఆధ్యాత్మిక బోధనలు, మహిమలు, మరియు ప్రపంచవ్యాప్త సేవా కార్యక్రమాల ద్వారా అసంఖ్యాక భక్తులను సంపాదించుకున్నారని, రాయలసీమలో కరువు ప్రాంతాలకు నీటి దాహార్తిని తీర్చిన ప్రేమమూర్తని, మనం కూడా ఆయన మార్గంలో నడవాలని, శాంతి భావంతో మెలగాలని తెలియజేశారు. అనంతరం 100 కేజీల కేకు కట్ చేసి భక్తులందరికీ శ్రీ సత్య సాయి శత జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తాదులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కోఆర్డినేటర్లు, మరియు సేవా సమితి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, సత్యసాయి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీ : కన్వీనర్ గౌస్ పీర్




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికల లో భారత కమ్యూనిస్టు పార్టీ పోటీ చేస్తుందని కనేకల్ మండల కన్వీనర్ గౌస్ పీర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కనేకల్ పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు మండల ఆదివారం సిపిఐ పార్టీ కార్యవర్గ సమావేశం మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాబోయే స్థానిక లోకల్ బాడీ ఎలక్షన్ విషయంపై చర్చించి రాబోయే ఎన్నికలలో సిపిఐ రాష్ట్ర పార్టీ ఆదేశాలు ప్రకారం కనేకల్ పట్టణంలో పంచాయితీ ఎన్నికలలో అన్ని వార్డులలో సిపిఐ పార్టీ తరపున గెలిచే కార్యకర్తలకు పోటీగా బరిలో దింపి పట్టణంలో గ్రామాల్లో అనేక సమస్యలు పట్ల క్షుణ్ణంగా పరిశీలన చేసి గ్రామాల్లో కావలసిన పట్టణంలో కావలసిన సిసి రోడ్లు అయితే నేమి డ్రైనేజీలు అయితేనేమి విద్యుత్ దీపాలు అయితేనేమి ఇంటికి ఉచితంగా తాగునీటి కనెక్షన్లు అయితేనేమి ఇవన్నీ సమస్య పరిష్కారం కావాలంటే సిపిఐ పార్టీ తరపున పోటీ చేసే కార్యకర్తలకు గెలిపిస్తే ప్రభుత్వం మెడలు వంచైనా ప్రభుత్వం నుండి నిధులు తెప్పించుకుని శాశ్వత పరిష్కారం చేస్తామని గౌస్ పీర్ అన్నారు. మాకు ఒక అవకాశం కల్పించండి గ్రామ ప్రజలకు పట్టణ ప్రజలకు కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శి ముళ్ళ సర్మాస్ వలి, పట్టణ కార్యదర్శి బి హనుమేష్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి దాదా పీర్, ఏపీ రైతు సంఘం కనేకల్ మండల అధ్యక్షుడు ఎస్ హెచ్ షఫీ ఇన్సాఫ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జిలాన్, కనేకల్ పట్టణ మైనార్టీ కార్యదర్శి నూర్ భాషా, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళ మండల కార్యదర్శి ఎస్ ఆబిదాబి, మండల అధ్యక్షురాలు పి హసీనా, కోశాధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కూతురు తనుశ్రీ కేశఖండము, నామకరణం మహోత్సవం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం అండేపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ అండేపల్లి హరి కూతురు ఎం తనుశ్రీ కేశఖండనము మరియు నామకరణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి, కంబదూర్ మండల అధ్యక్షులు గంపల రామాంజనేయులు, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, శెట్టూరు మండల ఉపాధ్యక్షులు బసంపల్లి మహేష్ బాబు, కంబదూరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించారు.

# స్వర్ణరథంపై సత్యసాయి దివ్యదర్శనం

- పరవశింపజేసిన భక్తుల హృదయాలు
- భక్తులను మంత్రముగ్ధులను చేసిన స్వర్ణరథం
- ఆకట్టుకున్న తబలా మాంత్రికుడు శివమణి వాద్యం

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి మహోత్సవాలు లక్షలాదిమంది భక్తాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి జయంతి మానవాళి చరిత్రలో ఒక దివ్య మైలురాయిగా నిలుస్తోంది. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతిని ప్రశాంతి నిలయం భక్తి, ఆనందం తో వేడుకగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి హిల్ వ్యూ స్టేడియంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శక్తివంతమైన వేద పారాయణం, నాదస్వర ధ్వనులు, వాద్యవృందం నాదంతో కళకళలాడిన స్వర్ణ రథోత్సవం ధార్మిక శోభతో ప్రారంభించారు. ప్రఖ్యాత తబలా మాంత్రికుడు శివమణి వాద్య నాదం ఈ శోభకు మరింత అందం చేకూర్చినట్లయింది. భారతదేశం లోని వివిధ రాష్ట్రాలు, ప్రపంచంలోని అనేక దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు తమ ప్రత్యేక సాంస్కృతిక ఆరాధనలతో భగవాన్‌కు మహామంగళారతిగా శ్రద్ధాంజలి ఘటించారు. మూడు ప్రధాన ఆధ్యాత్మిక విభాగాలువేదం వింగ్, నగర సంకీర్తన వింగ్, భజన వింగ్ఒకే వేదికపై ఆధ్యాత్మిక ఏకత్వాన్ని ప్రతి బింబించాయి. జ్యోతి ధ్యానం, వాహిని సుధామృతం, బాలవికాస్ విద్యార్థుల విలువల ఆధారిత కార్యక్రమాలు, సేవా విభాగం చేపట్టిన నారాయణ సేవ, ప్రేమ తరువు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భగవాన్ ప్రేమతో "అమ్మ పిల్లలు" అని పిలిచే ప్రశాంతి సేవాదళం భద్రత మరియు శ్రద్ధతో సేవలు అందించింది. భక్తి ఊరించి, హృదయాలను పరవశింపజేస్తూ స్వర్ణ రథం దర్శనమిచ్చింది. స్వర్ణ రథంపై దివ్య కాంతులతో విరాజిల్లుతున్న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా దివ్య దర్శనం అందిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ప్రముఖ గాయకుడు మనూ ఆలపించిన "కదిలినిది కదిలినిది స్వర్ణ రథం" గీతానికి శివమణి వాద్య మేళం చేర్చి ఆ దృశ్యం మరింత ఆకాశమయమైంది.

## తెదేపా అధ్యక్షులు బండి కృష్ణమూర్తిని సన్మానించిన బలిజ సంఘం సభ్యులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బండి కృష్ణమూర్తిని కనేకల్ బలిజ సంఘం సభ్యులు ఆదివారం రాయదుర్గం నందు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కనేకల్ బలిజ సంఘం అధ్యక్షులు ముక్తం మురళి మాట్లాడుతూ రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బలిజ సామాజిక వర్గానికి చెందిన బండి కృష్ణమూర్తిని నియమించినందుకు తెలుగుదేశం పార్టీ రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవతోనే ఈ బాధ్యత నాకు అప్పచెప్పారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు ముక్తం మురళి, గౌరవాధ్యక్షులు రాపా ప్రకాష్, సద్దుల పెద్ద తిప్పే స్వామి, వైస్ ప్రెసిడెంట్ బొట్టు ప్రసాద్, కోశాధికారి గుడి గుండ్ల గంగాధర, జాయింట్ సెక్రెటరీ కుమార్ మాజీ ట్రెజరర్ గోవిందరాజులు, వెంకటేశులు, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రేటింగ్ టోర్నీలో రాణించిన అనంత క్రీడాకారులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** తమిళనాడులోని హొసూర్ లోని ఆదియమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వేదికగా ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు జరిగిన లిటిల్ ఇంగ్లాండ్ 5వ ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ - 2025 లో అనంతపురం జిల్లా క్రీడాకారులు రాణించారు. ప్రపంచవ్యాప్తంగా 201 మంది క్రీడాకారులు పాల్గొనగా స్విస్ లీగ్ పద్ధతిలో 9 రౌండ్ల పోటీలను నిర్వహించారు. 5.5/9 పాయింట్లతో ఇంటర్నేషనల్ ఆర్బిటర్ మరియు ఏ1 చెస్ అకాడమీ సీనియర్ చెస్ కోచ్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు బిలో 1451-1600 రేటింగ్ కేటగిరిలో రన్నరప్ టైటిల్ కైవసం చేసుకుని రు.25,000/- నగదు బహుమతి , స్మార్ట్ టీవీ, ట్రోఫీని కైవసం చేసుకున్నారు.అండర్ - 15 బాలికల విభాగంలో అనంతపురం జిల్లా క్రీడాకారిణి శ్రీహ 3వ స్థానం సాధించి ట్రోఫీని ముఖ్యఅతిథి తమిళనాడు రాష్ట్ర చెస్ అసోసియేషన్ సంయుక్త-కార్యదర్శి ప్రగదీష్ మరియు టోర్నమెంట్ డైరెక్టర్ లోకేష్ చేతుల మీదుగా అందుకున్నారు.






## వైద్య విద్యను.. పేదలకు దూరం చేసేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ

- పీడీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని, పిపిపి విధానాన్ని రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలో ఎల్బీనగర్ లో పీ డీ ఎస్ యూ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్య విద్యాశాఖ మంత్రి రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కళాశాలలో నడపడానికి బడ్జెట్ లేదని చెప్పడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సరికాదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 18 నెలలుగా తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వైద్య విద్యను వ్యాపారమయం చేసి కార్పొరేట్ కబంధహస్తాల చేతులలో పెడుతున్నారు. రాష్ట్రంలో విశాఖపట్నంలో గూగుల్ కంపెనీలకు రాయితెలిచ్చి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్నారు కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నడపడానికి డబ్బులు లేవని చెప్పడం సరైనది కాదని దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, జిల్లా నాయకులు ఉదయ్, మహేంద్ర, ఆనంద్, మురళి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగుల కోసం స్టడీ సర్కిల్ ను వెంటనే ప్రారంభించాలి

- ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎ రవిశంకర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లాలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యో గుల కోసం స్టడీ సర్కిల్ ను వెంటనే ప్రారంభించాలని.. జిల్లా మంత్రి, కలెక్టర్లను ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని శ్రీనగర్ కాలనీలో గత 15 సంవత్సరాల నుంచి అంబేద్కర్ భవన్లో మూసి వేయబడిన స్టడీ సర్కిల్ ను.. తిరిగి ప్రారంభించి.. నిరుద్యోగులకు.. శిక్షణ ఇవ్వాలని నెలరోజుల క్రితం.. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారిని కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ జిల్లా మానిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధికారల మేరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను, అవసరమైతే కేంద్ర నిధులను .. వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికైనా స్టడీ సర్కిల్ ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# యాదవ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ.. అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి

## ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అత్యంత పురాతన మైన, విశిష్టమైన నాగరికత కలిగిన యాదవ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, యాదవ సమాజం అన్ని రంగాలలో ప్రాధాన్యత పొందేలా యాదవులం దరూ ఐకమత్యంగా పాటుపడాలని వై ఈ ఎస్.టి.ఈఏఎం ఐ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం బెంగళూరు నగరంలో నిర్వహించిన యాదవ ఆత్మీయ వనభోజనం మహోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కోరారు. సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో యాదవ సామాజిక వర్గం వెనుకబడి ఉందని విద్యావంతులు యాదవ సమాజ అభివృద్ధిని కోరే మేధావులు పెద్దలు ఐక్యంగా నిలచి అన్ని రంగాలలో తగు ప్రాధాన్యత పొందేలా ప్రణాళికలు రూపొందించి కార్య సాధనకు తోడ్పాటు అందించాలని కోరారు. దేశవ్యాప్తంగా గల యాదవ సామాజిక వర్గం రాజకీయ నాయకులు దాతలు తగు సహాయ సహకారాలు అందించి చిన్నారుల ఉన్నత విద్య పొందడానికి తద్వారా వారు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. రాజకీయంగా ప్రాధాన్యత సాధించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మానవ సంబంధాలు, పాలన విధానాలు, ధర్మ అధర్మ విచక్షణ, ప్రపంచ మానవాళికి మార్గ నిర్దేశం చేసే గీతను బోధించిన శ్రీకృష్ణుని మార్గంలో అందరూ నడవాలని సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్, హరిబాబు, ప్రతాప్ యాదవ్, చంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విజేత లైన చిన్నారులకు బహుమతులు అందజేశారు.

## వేణుగోపాల్ నగర్ కాలనీ వాసులకు

# తప్పని మురుగు కష్టాలు



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండల కేంద్రంలోని వేణుగోపాల్ కాలనీ ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైన, ఇళ్ల మధ్యనే మురుగు నిల్వ ఉండటంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ?ఆదివారం నాడు కాలనీ వాసులతో కలిసి పరిస్థితిని పరిశీలించిన ముత్యాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీ హాస్టల్ వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేసినా, మిగిలిన పనులను అర్ధాంతరంగా నిలిపివేయడం దారుణమన్నారు. దీంతో ఆ మురుగు నీరంతా కాలనీలో ఇళ్ల మధ్యనే నిల్వ ఉండిపోతుందని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, అపరిశుభ్రత పెరిగిపోయి... కాలనీలో నివసించే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.?తక్షణమే అధికారులు స్పందించి, మిగిలిన ప్రాంతంలో సీసీ రోడ్డును పూర్తి చేయాలని, డ్రైనేజీ నీరు సక్రమంగా బయటకు వెళ్లేందుకు తగిన మార్గాన్ని ఏర్పాటు చేయాలని ముత్యాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శంకర్ రెడ్డి, పెద్దన్న, షామీర్, మెహబూబ్ సహా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె మోక్షిత విష్ణు ప్రియాంక రెడ్డి వివాహ వేడుకలను ఆదివారం రాప్తాడు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి మడకశిర వైయస్సార్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప , రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులుహాలుకూరుకాంతరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శులు జీబీ.శివకుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి అదేవిధంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి,.నాగభూషణ రెడ్డి,ఎంపీటీసీ జయరాంయాదవ్, నియోజకవర్గ మైనార్టీ క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు నరసింహ, పట్టణ ప్రధానకార్యదర్శి బాలకృష్ణ రెడ్డి,పట్టణ కార్యదర్శులు అంజలి, రఘునందన్, నాగభూషణ్ రెడ్డి, సోషల్ మీడియాకన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను, ముస్లిం ఐక్యవేదిక విద్యార్థి సంఘంఅధ్యక్షుడు వసీంబెగ్, వైఎస్ఆర్సీపీ నాయకులు లక్ష్మీ నారాయణ, భోజెగౌడ్,కరుణాకర్, యంజారేగౌడ్, శివాపురంబాబు,తిప్పారెడ్డి, ఉమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేశఖండన కార్యక్రమానికి హాజరైన ఉమామహేశ్వర నాయుడు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం అండేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు హరికుమార్ నందినిల కూతురు తనుశ్రీ కేశాఖండన మరియు నామకరణం కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు మాజీ ఎంపీపీ కొల్లప్ప, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, తిమ్మగానిపల్లి మల్లి, తలారి రమేష్, వెంకటప్ప, కుమ్మర గంగాధర, శివన్న, రవి, తిమ్మప్ప, మధు, మంజు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కనకదాస్ 538జయంతి వేడుకలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల కేంద్రంలో కురుబ సంఘం తరపున వారి ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు 538 జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనకదాస్, చిత్రపటాన్ని పూలమాలవేసి పలు వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తుల పాల్గొన్నారు.

# టి ఎన్ టి యు సి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా చిట్నడుకు మహాలింగప్ప



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 23:** తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గం టి ఎన్ టి యు సి (తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్) కు మడకశిర తాలుక్ ఉపాధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిట్నడుకు మహాలింగప్ప ను తెలుగుదేశం పార్టీ హై కమాండ్ నియమించినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ నన్ను నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, మరియు జిల్లా అధ్యక్షులు అంజన్నప్ప కు, హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణకు, శాసనసభ్యులు ఎంఎస్ రాజు కు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి కి, నూతనంగా ఎన్నుకోబడిన టిఎన్టియుసి మడకశిర అధ్యక్షులు రఘురాం మరియు అమరాపురం మండల పార్టీ నాయకులందరికీ అలానే కార్యకర్తలకు మరియు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నూతన మడకశిర నియోజకవర్గం టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు చిట్నడుగు మహాలింగప్ప తెలిపారు. అలానే నాపై విశ్వాసం ఉంచి పార్టీ పదవి ఇచ్చిన కోసమే కాకుండా బాధ్యతగా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయడానికి ఇది ఒక అవకాశంగా భావించి, నాపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి పార్టీ అభివృద్ధికి పార్టీకి పేరు ప్రతిష్టలు తేవడానికి నా షాయ శక్తుల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# నేటి నుండి రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం

## మండల వ్యవసాయ అధికారి మంజునాథ్



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 23:** మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈనెల 24 నుంచి 27 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించబడుతోందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం తెలిపి అలానే వ్యవసాయ రంగాన్ని ముందుకు నడపడానికి రైతుల సలహాలు సూచనలు అడిగి తెలుసుకుంటూ, రైతులకు ముఖ్యమంత్రి తెలియజేసిన పంచ సూత్రాలను తెలియజేసే కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్లో బీడు భూములు ఉన్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలవలు పంపిణీ కార్యక్రమం కూడా జరుగుతుందని, అవసరం ఉన్న రైతులు మీ రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి మంజునాథ్ కోరారు.

# స్నేహమేరా శాశ్వతం అని నిరూపించిన స్నేహబృందం

## మృతిచెందిన స్నేహితురాలి కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామంలో రెండు నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ లక్ష్మీదేవి అనే మహిళ మృతిచెందడం జరిగింది.2004 సంవత్సరంలో తనతో పాటు చదువుకున్న పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులు లక్ష్మి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అని స్నేహబృందం చేయిచేయి కలిపి లక్ష్మీదేవి కుటుంబానికి అండగా నిలిచారు.లక్ష్మీదేవితో పాటు చదువుకున్న విద్యార్థులు లక్ష్మీదేవి మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆమె ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.ఈ సందర్భంగా గోవర్దన్ రెడ్డి,పెద్దన్న,శీనా తదితరులు మాట్లాడుతూ లక్ష్మీదేవి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. తనతో పాటు చదువుకున్న మిత్రులు అందరూ ఆర్థిక సహాయం చేయడం వలన లక్ష్మీదేవి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించామని తెలియజేశారు.భవిష్యత్తులో లక్ష్మీదేవి పిల్లలకు అండగా ఉంటామని తెలిపారు.







# శింగనమలలో భక్తి విషయాలలో బ్రాండ్‌గా నిలుస్తున్న బండారు కుటుంబం

**భద్రాద్రి తరహాలో మొట్ట మొదటిసారిగా సీతారాములోరి కళ్యాణం నిర్వహించింది బండారు కుటుంబమే...!**
**శ్రీ రుష్యశృంగ మహర్షి కొండపైకి వంటపాత్రలు అందించింది వారి కుటుంబమే....!**
**శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు అందించి కళ్యాణోత్సవం నిర్వహించింది బండారు కుటుంబమే...!**



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో అధ్యాత్మికతను,భక్తిని పెంపొందిస్తూ దేవాలయాల అభివృద్ధికి బండారు కుటుంబం తోడ్పాటును అందిస్తోంది.రాజికీయాలకు అతీతంగా ఎటువంటి పదవులు లేనప్పుడే వారు దేవాలయాల అభివృద్ధికి తమ కుటుంబం నుంచి ఎంతో తోడ్పాటును అందించారు.శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మారామాలయంలో భద్రాద్రి తరహాలో మొట్ట మొదటిసారిగా సీతారాములోరి కళ్యాణం నిర్వహించడమే కాకుండా స్వాములోరికి ముత్యాల తలంబ్రాలు పోయించిన ఘనత బండారు కుటుంబంనకే దక్కుతుంది.అలాగే శ్రీ రుష్యశృంగ మహర్షి కొండపైకి వచ్చే భక్తాదులకు మరియు శుభ కార్యక్రమంలకు శివరాత్రికి అక్కడ వంటలు చేయడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వంటపాత్రలు అందించింది బండారు కుటుంబమేనని చెప్పవచ్చును.చిన్నకాలువ వీధిలోని భవానిశంకరుల దేవాలయంనకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు ఉచితంగా అందించి కళ్యాణోత్సవం నిర్వహించింది బండారు కుటుంబమే,భక్తి విషయాలలో ముందుండే కుటుంబం బండారు కుటుంబం అనీ చెప్పవచ్చును. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మికతను ప్రోత్సహిస్తున్న కుటుంబం బండారు కుటుంబం.

శింగనమల మండలంలో బండారు కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ చరిత్రలో ఓ పేరు చిరస్థాయిగా నిలబెట్టుకున్నారని



చెప్పవచ్చును.హిందూ,ముస్లింలను ఆదర్శంగా నిలుపుతూ మత,సామరస్యానికి ప్రతీకగా ఉన్న శ్రీ మసూద్ స్వామి దర్గా అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కల్పించుకొని అక్కడికి వచ్చిన మహిళలకు ఇబ్బంది లేకుండా స్నానపు గదులు,టాయిలెట్స్ లను ఏర్పాటు చేయించడం కూడా జరిగింది. మరి ఇప్పుడు కొంతమంది బండారు కుటుంబం పై పలు విమర్శలు చేస్తూ దేవాలయాల అభివృద్ధి పనులు ఆటంకం కల్పిస్తున్నారని ,దేవాలయాల వద్ద రాజికీయాలు చేస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. ఆ విమర్శలు చేసే వారు ఇప్పటికైనా బండారు కుటుంబం గురించి పూర్తి విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.దేవాలయాల వద్ద రాజికీయాలు చేసేది,దేవాలయాల వద్ద ఎరుకుని తినే అలవాటు దేవుడికే శఠగోపం పెట్టే అలవాటు వున్నవారే బండారు కుటుంబాన్ని విమర్శిస్తున్నారని బండారు కుటుంబం అభిమానులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అటువంటి వారు మారాలని విమర్శలు ప్రక్కన పెట్టి శింగనమల మండలంలోని దేవాలయాల అభివృద్ధికి చేయిచేయి కలపాలని రాజికీయాలకు అతీతంగా అభివృద్ధి పనులకు సహకరించాలని పలువురు కోరుకుంటున్నారు.



## కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో 150 మంది ముత్తయిదువులకు ఒడి బియ్యం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా దాతల సహకారంతో 150 మంది ముత్తయిదువులకు ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన కార్యదర్శి విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ చంద్రశేఖర్ బాబు, తోట కిషోర్ బాబు, శిరోళ్ళ రామకృష్ణ పాల్గొనగా వారికి విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని రంగనాథ్ వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ తలారి రంగయ్య పాల్గొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎంపీగా తలారి రంగయ్య ఉన్నప్పుడు, పిఎస్ ఓ (గన్ మాన్) రంగనాథ్ విధులు నిర్వహించారు. గతంలో గన్ మాన్ పని చేసిన రంగనాథ్ వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పార్ట్నర్‌షిప్ విఫలం.. 3.5 కోట్ల హాస్పిటల్ ధ్వంసం!

- **సత్యనారాయణ రెడ్డి ఆగ్రహ ప్రదర్శన**
- **25 మందితో వెళ్లి శ్రీనివాస ఆసుపత్రి ధ్వంసం..**
- **2 టౌన్ సీఐ, శ్రీకాంత్ కేసు నమోదు లోతుగా దర్యాప్తు!!**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** పార్ట్నర్‌షిప్‌లో వచ్చిన విభేదాలు చివరకు ఘర్షణలకు, ఆస్తి ధ్వంసానికి దారి తీసాయి. అనంతపురం నగరంలోని సాయి నగర్‌లో నూతనంగా నిర్మితమైన శ్రీనివాస హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హాస్పిటల్ భాగస్వాముల్లో ఒకరు అయిన సత్యనారాయణ రెడ్డి, తన పెట్టుబడి తిరిగి ఇవ్వాలన్న డిమాండ్‌పై గత కొన్ని నెలలుగా ఇతర పార్ట్నర్లతో తీవ్ర మనస్పర్ధలు కొనసాగుతున్నాయి. సమస్యలు ఎన్నిసార్లు చర్చించినా పరిష్కారం కానందున, ఆగ్రహంతో ఉన్న సత్యనారాయణ రెడ్డి సుమారు 25 మంది సహచరులతో కలిసి హాస్పిటల్‌కు చేరుకుని అక్కడి వైద్య పరికరాలు, ఫర్నిచర్, గాజు అద్దాలు తదితర సామాగ్రిని ధ్వంసం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. హాస్పిటల్‌లోని అత్యాధునిక పరికరాలు పలు చోట్ల పాడైపోయాయి. ప్రాథమిక అంచనా ప్రకారం నష్టం సుమారు ?3.5 కోట్లు ఉంటుందని భాగస్వాములు తెలిపారు.ఈ ఘటనపై హాస్పిటల్‌లో మిగతా భాగస్వాములు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి సీసీ కెమెరా ఫుటేజీలు సైతం సీజ్ చేసినట్లు సమాచారం. పార్ట్నర్‌షిప్ వివాదం ఏ మేరకు పెరిగిందో, నష్టం ఎంతవరకు జరిగిందో, ఈ ఘటన వెనుక మరెవరెవరు ఉన్నారో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నేటి నుంచి 29వరకు రైతన్నలు మీకోసం పంచ సూత్రాలపై అవగాహన

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 24 నుంచి 29 వరకు అన్ని రైతు సేవ కేంద్రాలలో రైతన్నలు మీకోసం కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు బొమ్మనహళ్లి వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది సచివాలయం సిబ్బంది సమన్వయం చేసుకొని ప్రజా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిరోజు 90 వ్యవసాయ కుటుంబాలకు లాభసాటి వ్యవసాయానికి అనుసరించే పంచ సూత్రాలపై అవగాహన కల్పిస్తున్నట్లు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ మూడో తేదీన వ్యవసాయ సిబ్బంది రైతులతో సమీక్షించి అవసరమైన ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు.



## ఆశ్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సు - అన్నదానం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవా స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో 34 మంది విద్యార్థులకు ఆశ్రమంలో ఉదయం అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యురాలు తన పిల్లలతో పాటు ఆదివారం కోవూరునగర్ లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు (టిఫిన్) అన్నదానం చేశారు. అలాగే ట్రస్ట్ సభ్యులు దామోదర్ గుప్తా పుట్టినరోజు సందర్భంగాను విద్యార్థులకు నాలుగు రకాల వినుబండారాలు(స్నాక్స్) అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని, కోపం ఆవేశం వీటికి దూరంగా ఉంటూ వినయ విధేయతలతో జీవించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

### జనసేన వీర మహిళల ఆధ్వర్యంలో

## సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ పుట్టినరోజు జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆజాద్ నగర్ లోని లాల్ బాషా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదరణ సేవా సమాజ ట్రస్ట్ లో ఉన్న వృద్ధులకు విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన కార్యదర్శి జయమ్మ, శరణ్య, శైలజ సుందరి తిరుమల విమల తదితరులు పాల్గొన్నారు.



### మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి మొదటి స్థానం పొందిన విద్యార్థులను కాకుండా..

## తర్వాతి స్థానం పొందిన విద్యార్థులను ఎంపిక చేయడం అన్యాయం

### ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం రోజున విజయవాడలో మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి సంబంధించి అనంతపురం జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఒకటి, రెండు, మూడు స్థానాలలో ఎన్నికైన వారిలో ఒకటవ స్థానం పొందిన విద్యార్థికి రాజ్యాంగ దినోత్సవం రోజున అవకాశం ఉంటుందని పోటీలు నిర్వహించి ఎన్నిక చేయడం జరిగింది. మొదటి స్థానం పొందిన విద్యార్థులకు నియోజకవర్గస్థాయిలో సన్మాన కార్యక్రమం మరియు నియోజకవర్గ స్థాయిలో, జిల్లాస్థాయిలో కూడా అసెంబ్లీలో ఏవిధంగా మాట్లాడాలో తర్ఫీదు కూడా ఇవ్వడం జరిగింది. అయితే అనంతపురం జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో మొదటి స్థానం విద్యార్థులకు కాకుండా తర్వాతి స్థానంలోని విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ విషయంపై అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ని ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ సంప్రదించగా రాష్ట్ర స్థాయిలో పారామీటర్స్ అనుసరించి ఎన్నికైన ముగ్గురిలో ఒకరిని సెలెక్ట్ చేసి రాష్ట్రస్థాయినుండే సెలక్షన్ లిస్ట్ వచ్చిందని జిల్లా స్థాయి నుండి మొదటి మూడు స్థానాల పేర్లు మాత్రమే మేము పంపించడం జరిగిందని, సెలక్షన్ జిల్లాస్థాయిలో జరగలేదని తెలియజేశారు. అయితే ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ నియోజకవర్గస్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు,పేపర్ స్టేట్మెంట్ లు ఇచ్చి చివరికి 1వ స్థానం పొందిన విద్యార్థులకు కాకుండా వారి తర్వాత స్థానాలకు వచ్చిన విద్యార్థులకు అవకాశం కల్పించడం భావ్యం కాదని ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గము నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తపోవనం లో అలేఖ్య అనే అమ్మాయిని సెలెక్ట్ చేయాల్సి ఉండగా ఆ అమ్మాయిని కాకుండా తర్వాత వారికి అవకాశం కల్పించడం జరిగిందని ఉదాహరణలతో తెలియజేయడం జరిగింది. ఇలా మరికొన్ని నియోజకవర్గాల్లో జరిగాయని ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ విద్యాశాఖాధికారి కి తెలియజేసింది. మొదటి స్థానం పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్ర నిరుత్సాహానికి గురి కావడం జరిగింది. ఈవిషయాన్ని నిన్నటి నుండి ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు ద్వారా రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి, విద్యాశాఖ మంత్రి , మంత్రి ఓ ఎస్ డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కొన్ని జిల్లాల్లో మార్పు చేయడం జరిగింది. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు అనంతపురం జిల్లాలోని మొదటి స్థానం పొందిన విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని సవరించాలని ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు.